నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 1-2-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 160 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కాశీం కేసులో పోలీసుల కౌంటర్ కాపీలో సంచలన అంశాలు

హైదరాబాద్, జనవరి31 (ఆర్ఎన్ఎ): ప్రొఫెసర్ కాశీం కేసులో పోలీసులు కౌంటర్ కాపీలో సంచలన అంశాలు బయటపెట్టారు. లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారంతో మావోయిస్టులతో కాశీంకు సంబంధాలు ఉన్నట్లు తేలిందని కౌంటర్ కాపీలో పోలీసులు పేర్కొన్నారు. కాశీం 'నడుస్తున్న తెలంగాణ' సంచికకు మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు చంద్రన్న నిధులు ఇస్తున్నాడని పోలీసులు ఆరోపిస్తున్నారు. సంభాషణల విషయంలో మావోయిస్టులు అభివృద్ధి చెందారని, డీకోడ్ చేయలేని విధంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉపయోగిస్తున్నారని పోలీసులు తెలిపారు. కాశీం ఇంట్లో లభ్యమైన హార్డ్‌డిస్కులు, పెన్‌డ్రైవ్‌లు, సీడీలు ఎఫ్ఎస్ఎల్‌కు పంపామన్నారు. ఎన్క్రిప్ట్ డేటా ఉండటంతో డేటా రిట్రీవ్ చేయడం సాధ్యపడటం లేదని పోలీసులు చెబుతున్నారు.

గ్రామాలు మెరుగుపడాలి

బోడోల సమస్య పరిష్కారానికి చర్యలు
హింసాత్మక నిరసనలు దేశ ప్రగతికి మంచిది కాదు
రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

న్యూఢిల్లీ,జనవరి 31(ఆర్ఎన్ఎ): గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందని.. పట్టణ ప్రాంతాల్లో ఉండే అన్ని సౌకర్యాలు గ్రామాలకు విస్తరించాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. పార్లమెంట్ బ్జడెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు.

ఈ దశాబ్దం భారత్‌కు ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. 'ఈ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలు చేపట్టింది. ముస్లిం మహిళలకు న్యాయం చేకూరేలా ట్రిపుల్ తలాక్ బిల్లు తీసుకొచ్చింది.

అసోంలో బోడో సమస్య పరిష్కారానికి చర్చలు జరుపుతాం. బోడోల సమస్య పరిష్కారానికి రూ.105కోట్లతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టింది. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అనేక కొత్త చట్టాలను తీసుకొచ్చింది. అయోధ్య రామజన్మభూమి అంశంలో సుప్రీంకోర్టు తీర్పుపై దేశ ప్రజలు చూపిన ఔన్నత్యం ప్రశంసనీయం. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం కొత్త పథకాలు ప్రవేశపెడుతోంది. అనేక అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో భారత్ ముందంజలో ఉంది. సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్ మూల మంత్రంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. పారదర్శక చర్చ, అభిప్రాయాల మార్పిడి ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తుంది. నిరసనలు, హింసాత్మక కార్యక్రమాలు దేశ ప్రగతిని దెబ్బతీస్తాయి. ఆర్టికల్ 370 రద్దు ద్వారా కశ్మీర్ ప్రజలకు అన్నిరకాల ప్రయోజనాలు చేకూర్చాం. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈశాన్య రాష్ట్రాల్లో రహదారులు, రైల్వేలైన్లను మరింత అభివృద్ధి చేసి అనుసంధానం చేశాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

"2019లో కొన్ని చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్టికల్ 370, ఆర్టికల్35ఏ రద్దు బిల్లుకు ఉభయసభల్లోను మూడొంతుల మెజార్టీతో ఆమోదం లభించింది. ఇది చారిత్రాత్మకమైన విషయం. అంతేకాకుండా జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలకు సమానమైన అభివృద్ధి లభించనుంది. ఈ సందర్భంగా రెండు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రజలకు నా అభినందనలు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో వలు విద్యాసంస్థలను ఏర్పాటు చేయనున్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం పలు కొత్త పథకాలను తీసుకొస్తుంది. ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ యోజన పథకాల ద్వారా పేదల సంక్షేమం కోసం పాటుపడుతోంది. కేంద్ర ప్రభుత్వం కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌ను ఏర్పాటుచేసి రికార్డు నెలకొల్పింది. గురునానక్ 550వ జయంతి సందర్భంగా కర్తార్‌పూర్ కారిడార్‌ను జాతికి అంకితం చేశారు. పౌరసత్వ సవరణ చట్టం చారిత్రాత్మక చట్టం. సీఏఏతో బాపూ కలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చింది. పాక్‌లో నివసించడం ఇష్టం లేని హిందువులు భారత్ రావాల్సిందిగా మహాత్మాగాంధీ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం

సీఏఏ పేరుతో బాపూ కలను సాకారం చేసింది. ఆందోళనల పేరుతో హింసకు పాల్పడితే అది దేశాన్ని బలహీనం చేస్తుంది.

పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ,జనవరి31 (ఆర్ఎన్ఎ): పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు విచ్చేసిన రాష్ట్రపతికి స్వాగతం పలికారు. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగించారు. ప్రభుత్వం రేపు బ్జడెట్ ను ప్రవేశపెట్టనుంది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం 45 బిల్లులను ఉభయసభల ముందుకు తీసుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇప్పటికే గురువారం అఖిలపక్ష సమాశం ఏర్పాటు చేశారు. మరోవైపు రేపు ప్రతిపక్ష పార్టీలు సమావేశం కానున్నాయి. ఏప్రిల్ 3వ తేదీ వరకు సమావేశాలు జరుగుతాయి.

అనుమానాస్పద స్థితిలో యువతి ఆత్మహత్య

మచిలీపట్నం, జనవరి 31(ఆర్ఎన్ఎ): అనుమానాస్పదస్థితిలో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సుల్తాన గరంలో గురువారం చోటుచేసుకుంది. బందరు రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని సుల్తానగరానికి చెందిన సమ్మెట అనితాసాయిలక్ష్మి (20) మచిలీపట్నం బాలసాయి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతోంది. తండ్రి శ్రీనివాసరావు డొకిపర్రు దేవాలయంలో పనిచేస్తున్నాడు. ఉదయం అనిత ఇంట్లో ఉండగా తల్లిదండ్రులు బ్యాంకులో పని నిమిత్తం మచిలీపట్నం వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా అనితా ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. చికిత్స నిమిత్తం ఆమెను బందరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అనిత చనిపోయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఎన్ఐ లక్ష్మీనరసింహమూర్తి ఘటనా స్థలానికి వెళ్లి నమోదు చేశారు.

భర్త చేసిన తప్పుకు భార్యను రాళ్లతో కొట్టి చంపారు

ఫరూఖాబాద్(యూపీ), జనవరి 31(ఆర్ఎన్ఎ): బర్తిడే అని పిలిచి 23 మంది పిల్లలను బందీలు చేసిన వ్యక్తిని పోలీసులు హతమార్చిన విషయం తెలిసిందే. అయితే అతను చేసిన తప్పుకు ఆయన భార్యను గ్రామస్తులు కొట్టి చంపడం విషాదంగా మారింది. ఉత్తర ప్రదేశ్‌లోని మహ్మదాబాద్ ప్రాంతం కతారియాకు చెందిన సుభాష్ బథం అనే వ్యక్తి తన కూతురి పుట్టిన రోజు వేడుకలకు రావాల్సిందిగా స్థానిక పిల్లలను ఆహ్వానించాడు. దీంతో గురువారం మధ్యాహ్నం 23 మంది పిల్లలు అతని ఇంటికి చేరుకోగా వాళ్లందరినీ ఇంట్లో పెట్టి నిర్బంధించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పిల్లలను బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేశారు. అయితే నిందితుడు పోలీసులపైకి నాటుబాంబు విసరడంతోపాటు పలుమార్లు కాల్పులకు దిగాడు. దీంతో ముగ్గురు పోలీసులు, ఓ గ్రామస్థునికి గాయాలయ్యాయి. పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి నిందితుడిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నిందితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సుమారు ఎనిమిది గంటపాటు ఆపరేషన్ నిర్వహించిన ఎన్ఎస్‌జీ(నేషనల్ సెక్యూరిటీ గార్డ్) బృందాలు రాత్రి 1.20 సమయంలో పిల్లలను సురక్షితంగా విడిపించారు. ఇక నిందితుడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు అతని భార్యను రాళ్లతో కొట్టి చంపారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి వచ్చేసరికి ఆమె తీవ్రగాయాలతో పడి ఉంది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

వేములవాడ అభివృద్ధికి సంపూర్ణ సహకారం: కేటీఆర్

హైదరాబాద్, జనవరి 31: వేములవాడ పట్టణ, దేవాలయాభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి కేటీఆర్ తెలిపారు.

ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ మదు రాజేందర్ శర్మ, సెస్స్ డైరెక్టర్ రామతీర్థపు రాజు నేడు మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వేములవాడ మున్సిపాలిటీలో సుపరిపాలనకు నడుం కట్టాలన్నారు. వీటీడీఏతో కలిసి అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. త్వరలోనే చెన్నమనేనితో కలిసి స్వయంగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

కరోనా వైరస్.. వుహాన్ వీధిలో శవం

హైదరాబాద్, జనవరి 31: వుహాన్ నగరం కేంద్రంగా కరోనా వైరస్.. చైనాలో వ్యాప్తి చెందుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ నగరంలోని ఓ వీధి నిర్మానుషంగా మారిపోయిది. అక్కడ వీధిలో ఉన్న పేవ్‌మెంట్‌పై ఓ మనిషి చనిపోయి ఉన్నాడు. ఓ చేతిలో ప్లాస్టిక్ కవర్ పట్టుకుని, మూతికి మాస్క్ కట్టుకుని ఉన్న ఆ వ్యక్తి.. వీధిలో శవమై కనిపించడం ఆందోళన కలిగిస్తున్నది. సుమారు కోటిన్నర జనాభాతో ఎప్పుడూ బిజీగా ఉండే ఆ సిటీ ఇప్పుడు నిర్మానుషంగా మారింది. కరోనా వైరస్ వల్ల ఆ వ్యక్తి మృతిచెంది ఉంటాడని అనుమానాలు కలుగుతున్నాయి. వీధిలో చనిపోయిన వ్యక్తిని మెడికల్ ఎమర్జెన్సీ వాహనంలో తీసుకువెళ్లారు. అక్కడ ఉన్న కొందరు ఆ దృశ్యాన్ని చూశారు. కానీ ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోయారు.

కరోనా ఎఫెక్ట్...
గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

జెనీవా,జనవరి 31(ఆర్ఎన్ఎ): ప్రాణాంతకంగా మారి అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్న కరోనా వైరస్ వ్యాప్తి పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వైరస్ విస్తరిస్తున్న తీరు..

రోజురోజుకీ మరణాలు సంఖ్య పెరుగుతుండడాన్ని దృష్టిలో ఉంచుకొని అంతర్జాతీయ ఆరోగ్య ఆత్యయిక స్థితి(గ్లోబల్ హెల్త్ ఎమెర్జెన్సీ)గా ప్రకటించింది. దీంతో ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలని సందేశాన్ని పంపింది. ఆరోగ్యపరంగా బలహీనంగా ఉన్న వ్యవస్థల్లో ఈ వైరస్ తీవ్రత భారీగా ఉండే అవకాశం ఉందని డబ్ల్యూహెచ్వో చీఫ్ టెడ్రోస్ అధనోమ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాల్సి వచ్చిందని వెల్లడించారు. ఈ అంటువ్యాధిని ఎదుర్కోవడానికి చైనా తీసుకుంటున్న చర్యల్ని కొనియాడిన ఆయన.. ఇతర దేశాలు సైతం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

వైరస్ వ్యాప్తి నేపథ్యంలో వివిధ దేశాలు ప్రయాణాలపై విధిస్తున్న ఆంక్షల్ని డబ్ల్యూహెచ్ఓ తప్పుబట్టింది. దీని వల్ల బాధితులకు సరైన సహాయ సహకారం అందించేందుకు అడ్డంకులు ఏర్పడతాయని అభిప్రాయపడింది. తాత్కాలికంగా ఇలాంటి చర్యలు ఉపశమనం కలిగించినట్లు కనిపించినా.. దీర్ఘకాలంలో దుష్పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది.

మరోవైపు కరోనా వైరస్ సోకి మరణించిన వారి సంఖ్య 213కు చేరింది. మరో 9816 మందికి ఈ వైరస్ సంక్రమించినట్లు గుర్తించారు

. ఒక్క చైనాలోనే 9692 మందిని బాధితులుగా గుర్తించగా.. హాంగ్‌కాంగ్‌లో 12, మకావు 7, తైవాన్ 9, ఇతర ఆసియా దేశాల్లో 62, ఐరోపాలో 13, ఉత్తర అమెరికాలో 8, ఆస్ట్రేలియాలో 9, ఇతర ప్రాంతాల్లో 4 కేసులు నమోదైనట్లు ధ్రువీకరించారు. ఇక వైరస్‌కు కేంద్ర బిందువుగా ఉన్న హుబెయ్ ప్రావిన్సులో 204 మరణాలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 20 దేశాలకు కరోనా వైరస్ పాకినట్లు ధ్రువీకరించారు.

త్వరలో టీఎస్ బీపాస్ : మంత్రి కేటీఆర్

శుక్రవారం హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన ఐటి మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ .

హైదరాబాద్, జనవరి 31: టీఎస్ ఐపాస్ లాగే భవన నిర్మాణ అనుమతుల కోసం త్వరలోనే టీఎస్ బీపాస్ తీసుకురానున్నట్లు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. టీఎస్ బి పాస్ కూడా దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షో 2020ను మంత్రి కేటీఆర్ నేడు ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పలు చోట్ల అస్థిరత ఉన్నా తెలంగాణలో స్థిరమైన రాజకీయ వ్యవస్థ ఉందన్నారు. నాలుగేళ్ల క్రితమే బిల్డర్ల సమస్యలన్నీ సీఎం కేసీఆర్ పరిష్కరించారన్నారు. కార్యదక్షత, సమర్థత, విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ మనకు లభించడం తెలంగాణ రాష్ట్రం చేసుకున్న అదృష్టమన్నారు. సీఎం కేసీఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందన్నారు. 2014లో జేఎల్ఎల్ రేటింగ్స్‌లో హైదరాబాద్ టాప్-20లో లేదు. కానీ 2020లో 130 నగరాలను వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. క్వాలిటీ ఆఫ్ లివింగ్ బిజినెస్ పెరగాలని మంత్రి పేర్కొన్నారు. హైదరా బాద్ మీద మాత్రమే కాకుండా రాష్ట్రంలోని ఇతర నగరాల పైనా నిర్మాణరంగ సంస్థలు దృష్టి పెట్టాలని కోరారు. మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మౌళిక వసతుల కోసం రూ.2,500 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని సూచించారు.

నాగోల్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో విస్తరణ...

మెట్రోలైన్‌ను నాగోల్ నుంచి శంషాబాద్ వరకు విస్తరిస్తరించనున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. వారం రోజుల్లో మెట్రో మరో కారిడార్ ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ ప్రధాన రోడ్ల నిర్వహణ బాధ్యతను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. ఫార్మాసిటీని కూడా ఈ సంవత్సరమే ప్రారంభిస్తామన్నారు. హైదరాబాద్ నిర్మాణరంగంలో లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారన్నారు. భవన నిర్మాణరంగంలో కూలీలు సగానికిపైగా ఇతర రాష్ట్రాల వారే ఉన్నారు. రాష్ట్రంలో స్థిరాస్థి రంగానికి ఎలాంటి ఢోకా లేదన్నారు. ఓఆర్ఆర్ చుట్టూ మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. మరో పదిహేనేళ్లపాటు హైదరాబాద్ వృద్ధి ఇదేవేగంతో కొనసాగనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో శుద్ధి చేసిన నీటిని భవన నిర్మాణంలో ఉపయోగించాలన్నారు. పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు కొత్త పాలసీని తీసుకొస్తమన్నారు. పశ్చిమ హైదరాబాద్‌లో నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లు నిర్మాణ ప్రాంతాల్లో దుమ్మదూళి లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిల్డర్లు స్వీయనియంత్రణ పాటించాలన్నారు. భవన నిర్మాణంలో సృజనాత్మకత కూడా ఉండాలని.. కాలుష్యం లేకుండా నిర్మాణంలో నూతన టెక్నాలజీ ఉపయోగించాలని మంత్రి పేర్కొన్నారు.

ఉరిశిక్ష అమలుపై స్టే ఇవ్వండి

-సుప్రీంలో నిర్భయ దోషి పవన్ గుప్త

న్యూఢిల్లీ,జనవరి 31(ఆర్ఎన్ఎ): ఉరిశిక్ష అమలుపై స్టే ఇవ్వాలని కోరుతూ నిర్భయ దోషి పవన్ గుప్త శుక్రవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నిర్భయ హత్యచార ఘటన సమయంలో తాను మైనర్ అని, దాని ఆధారంగానే విచారణ జరపాలని కోరుతూ పవన్ గుప్తా ఇటీవల సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను న్యాయస్థానం తిరస్కరించిన నేపథ్యంలో తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ రివ్యూ పిటిషన్ దాఖలు చేశాడు. సంచలనం సృష్టించిన నిర్భయ అత్యాచారం, హత్య కేసులో దోషులను ఉరి తీయడానికి ఇంకా ఒక్కరోజే గడువు ఉండటంతో తీహాడ్ జైల్లో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు శిక్ష అమలును వాయిదా వేసేందుకు దోషుల ప్రయత్నాలూ కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం (ఉరికి ఒక్కరోజు ముందు) సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. నిర్భయ ఘటన సమయంలో తాను మైనర్ అని వేసిన పిటిషన్‌ను కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ దోషుల్లో ఒకడైన పవన్ గుప్తా రివ్యూ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ సందర్భంగా ఉరిశిక్ష అమలుపై స్టే ఇవ్వాలని కోరాడు. దిల్లీ కోర్టు ఇచ్చిన డెత్ వారెంట్ ప్రకారం శనివారం ఉదయం 6 గంటలకు దోషులను ఉరితీయాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో శిక్ష అమలును వాయిదా వేయించేందుకు దోషులు అనేక యత్నాలు చేస్తుండటం గమనార్హం.

ఇదిలా ఉండగా.. ఉరిశిక్ష అమలుపై స్టే ఇవ్వాలని కోరుతూ దోషులు వేసిన పిటిషన్‌పై దిల్లీ పాటియాలా కోర్టు విచారణ ప్రారంభించింది. దోషులందరూ అన్ని న్యాయపరమైన అవకాశాలు వినియోగించుకునేవరకు ఉరిశిక్ష అమలు చేయవద్దని కోరుతూ దిల్లీ కోర్టులో నిన్న పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం.. పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాల్సిందిగా తీహాడ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. అయితే శిక్షను ఆలస్యం చేసేందుకే దోషులు ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారని, చట్టాన్ని అవహేళన చేస్తున్నారని ప్రాసిక్యూషన్ న్యాయవాదులు ఆరోపిస్తున్నారు.

ఐబీఎం సీఈవోగా భారత సంతతి వ్యక్తి అరవింద కృష్ణ

వాషింగ్టన్,జనవరి 31(ఆర్ఎన్ఎ): అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల సీఈఓల జాబితాలో మరో భారతీయుడు చేరారు. అమెరికా ఐటీ దిగ్గజం ఐబీఎం ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా భారత సంతతి వ్యక్తి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆ పదవిలో ఉన్న వర్జీనియా రొమెట్టీ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో.. ఆ స్థానంలో అరవింద్ కృష్ణని నియమిస్తూ ఐబీఎం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. అరవింద్ (57) ప్రస్తుతం కంపెనీ క్లౌడ్ అండ్ కాగ్నిటివ్ సాఫ్ట్‌వేర్ విభాగానికి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. లైనక్స్ వంటి ప్రముఖ ఆపరేటింగ్ టెక్నాలజీని అందించిన 'రెడ్ హ్యాట్' కొనుగోలులో అరవింద్ కీలకపాత్ర పోషించారు. భవిష్యత్తును శాసించబోయే 'హైబ్రిడ్ క్లౌడ్' సాంకేతికత ప్రాముఖ్యతను గుర్తించి నుండడం పట్ల వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. మరోవైపు ఐబీఎం నాయకత్వ మార్పుపై మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. ఓ దశలో ఐబీఎం షేర్లు ఐదు శాతం మేర లాభపడ్డాయి. 'క్లౌడ్ అండ్ క్వాంటమ్ కంప్యూటింగ్' సాంకేతికతలో కీలకంగా వ్యవహరించారు. రానున్న దశాబ్ద కాలంలో సాంకేతిక రంగంలో గణనీయ మార్పులు చోటుచేసుకో బోతున్న తరుణంలో అరవింద్ కంపెనీ బాధ్యతలు స్వీకరించ నుండడం పట్ల వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. మరోవైపు ఐబీఎం నాయకత్వ మార్పుపై మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. ఓ దశలో ఐబీఎం షేర్లు ఐదు శాతం మేర లాభపడ్డాయి.

మమ్మల్ని ఎవరూ బంధించలేదు..క్షేమంగానే ఉన్నాం

-చైనాలో తెలుగు ఇంజినీర్లు సెల్ఫీ వీడియో

హైదరాబాద్,జనవరి 31(ఆర్ఎన్ఎ): "మమ్మల్ని ఎవరూ బంధించలేదు. ఇక్కడ అందరం క్షేమంగా ఉన్నాం"అని చైనాలో తెలుగు ఇంజినీర్లు సెల్ఫీ వీడియో పంపారు. చైనాలో కరోనా వైరస్ ప్రబలుతోన్న నేపథ్యంలో అక్కడున్న తెలుగువారి ఆరోగ్య పరిస్థితులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ వీడియా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అక్కడున్న తెలుగువారిని సొంత రాష్ట్రాలకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉద్యోగరీత్యా చైనాలోని వుహాన్‌లో పనిచేస్తున్న తెలుగు ఇంజినీర్లు వారి ఆరోగ్య పరిస్థితులపై ఒక సెల్ఫీ వీడియో తీసి పంపించారు." సమయానికి ఆహారం, నీళ్లు అందిస్తున్నారు. మాకు రోజూ వైద్య పరీక్షలు చేస్తున్నారు. మేం పనిచేస్తున్న కంపెనీ మమ్మల్ని బాగా చూసుకుంటోంది. మా విషయంలో ఎలాంటి పుకార్లు నమ్మొద్దు. బీజింగ్‌లోని భారత ఎంబసీతో మాట్లాడాం. త్వరలోనే భారత్‌కు తిరిగి వచ్చేస్తాం' అని వారు పంపించిన వీడియోలో తెలుగు ఇంజి నీర్లు పేర్కొన్నారు. చైనాలో ఉన్న టీసీఎల్ కం పెనీకి చెందిన ఇంజినీర్ల ఆరోగ్య పరిస్థితులపై ఆ సంస్థ స్పందించింది. 'చైనాలోని షెంజన్ నగరంలో శిక్షణలో ఉన్న 16 మంది ఉద్యోగులు ఇప్పటికే హాంకాంగ్ చేరుకున్నారు. వీరు కాకుండా మరో 58 మంది వుహాన్‌లో ఉన్నారు. అక్కడ వాళ్ళకి అన్ని వసతులు కల్పిస్తున్నాం. హౌస్ అరెస్ట్ చేశారని వస్తున్న వార్తలు అవాస్తవం. వుహాన్ నగరంలో రాకపోకలకు నిషేధం ఉంది. ప్రస్తుతం అక్కడ బయటకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. భారత ఎంబసీతో సంస్థ సంప్రదింపులు జరుపుతోంది. మూడు రోజుల్లో సానుకూల సంకేతాలు వస్తాయని ఆశిస్తున్నాం. వారికి ÷రిళిజూ ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నాం. ప్రతి ఒక్కరి పరిస్థితి నిలకడగా ఉంది' అని టీసీఎల్ సంస్థ ప్రతినిధి రఘు తెలిపారు.

జనగామలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

జనగామ, జనవరి31 (ఆర్ఎన్ఎ): వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ.. ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు రెండు రోజుల సమ్మె చేపట్టారు. ఇవాళ, రేపు దేశవ్యాప్తంగా బ్యాంకుల వద్ద ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టనున్నారు. బ్యాంకు ఉద్యోగుల వేతనాలు పెంచాలని 20 సార్లు చర్చలు జరిపామని, ఉన్నతాధికారులు 13 శాతానికి మించి పెంచేందుకు అంగీకరించలేదని యునైటెడ్ ఫోరమ్ ఫర్ బ్యాంక్ యూనియన్స్ నేతలు వెల్లడించారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఉన్న ఎస్ బీఐ బ్రాంచీ ముందు ఉద్యోగులు ప్లకార్డుల తో ప్రదర్శన చేపట్టారు. ఉద్యోగులపై పని భారం పెరిగిపోయిందని, ఖాతాదారుల కోసం శ్రమించి, సేవలందిస్తున్నా, తమను పట్టించుకోకుండా, డిమాండ్ల పరిష్కారం విషయంలో సాగతీత ధోరణిలోనే ప్రభుత్వం ఉందని యూనియన్ నాయకులు ఆరోపించారు."

చరిత్రలో నేటినిజం

కం॥ రాకాశశి వదనుండై
చీకటులను జీల్చగలుగు చిన్మయగుటై
"జాకీపరాళు" వెలుగుల
శ్రీకరుడం దించినట్టి శేముషి మోడన్!!

(ఫిబ్రవరి 1 జానీషరాఫ్ జననం)

-రాధశ్రీ

సెల్: 9494481210

దేశభక్తి గీతాలకు శాశ్వత కీర్తిని తేవాలి.

నేటినిజం
శనివారం 1-2-2020

ఒకప్పుడు పాఠశాలల్లో దేశభక్తి గేయాలకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. 'నేనూ నా దేశం, నీ ధర్మం నీ సంఘం, గాంధీ పుట్టిన దేశం, పుణ్యభూమి నా దేశం, భలేతాత మన బాపూజీ.. వంటి సినీ గేయాలు, సారే జహాసె అచ్ఛా, హిందేశ్‌కే నివాసి, పిల్లల్లార పాపల్లార, హెూంగే కామియాబ్.. వంటి సామూహిక గీతాలను, ఎల్లలెరుగని వాళ్ళము అనే ప్రపంచ బాలల గీతం.. ఇంకా అనేక దేశభక్తి గీతాలు నేటితరం పిల్లలకు తెలియవు. సందేశాత్మక గీతాలను, దేశభక్తి గేయాలను స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా విధిగా పాఠశాలల్లో వినిపించేవారు. పిల్లలకు వాటిని నేర్పించే వారు. ఈ గీతాలు పిల్లలలో దేశభక్తిని పెంచేవి. కానీ నేడు ఆ పాటలను మరచిపోయే పరిస్థితి వచ్చింది. జెండావందనం కూడా మొక్కుబడి తంతులా ముగిస్తున్నారు. ఇప్పుడు అతి కొద్ది పాఠశాలల్లోనే దేశభక్తి గీతాలాపన జరుగుతోంది. కొన్ని ఆధునిక గేయాలను రికార్డుల్లో వినిపిస్తున్నారు. పాటల పోటీ అంటే ఇప్పుడు పిల్లల నోటి నుంచి వచ్చేవి సినిమా పాటలే. సాహిత్యంతో సంబంధం లేకుండా మాస్ పాటలే వినాల్సి వస్తోంది. ఈ పరిస్థితి పిల్లలపై దుష్ప్రభావాన్ని చూపుతుంది. తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో పిల్లలకు నిత్యం దేశభక్తి, గీతాలను చేర్చాలి. దేశభక్తి పాటలను సీడీలుగా రూపొందించి ప్రభుత్వం అన్ని పాఠశాలలకు సరఫరా చేయాలి. కొన్ని పాఠశాలల్లో ఆటలంటూ విద్యార్థులను వీధుల్లోకి తీసుకొని వచ్చి అందరూ చూసేలా ఆటలు ఆడిస్తున్నారు. అలా అయితే సంతోషమే. కానీ ఆటలంటే ఏ ఫుట్‌బాల్, వాలీబాల్ అనుకునేరు. కాదు కాదు. తంబోలా.. ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇదే నెంబర్ల గోల. మైక్స్ అమర్చుకుని మరీ విసిగిస్తున్నారు అంటే అతిశయోక్తి కాదు. ఏ పాఠశాల సందేశాత్మక గీతాలను నేర్పించాలి. వారిలో దేశభక్తిని పెంపొందింప జేయాలి. వారిని నైతికంగా ఉత్తము లను చేయాలి. జాతీయ భావాన్ని పెంచే దేశభక్తి గీతాలను, సామూహిక గేయాలకు శాశ్వత కీర్తిని తేవాలి. పాఠ్యపుస్తకాలలో కొన్ని దేశభక్తి చూసినా అందులోంచి తంబోలా నెంబర్లు తప్ప ఏమీ వినిపించడం లేదు. అదే ప్రశ్న అడిగితే ఇది కూడా వారి బ్రెయిన్‌కు పదును పెడుతుంది అనడం గమనార్హం. ఏది చేసినా పెద్దగా అడ్వర్‌టైజ్‌మెంట్ లాగా చేయడం అలవాటుగా మారింది. రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల్లో కూడా గెలవాలని ఎంతగా ప్రయత్నించే నెపంలో ఎన్ని డ్రామాలు, వాగ్దానాలు ఇస్తారో, అలాగే వచ్చే ఏడాదికి తమ పాఠశాలలో విద్యార్థులను పెంచుకోవడానికి, ఆకర్షించుకోవడానికి చేసే ఎత్తులు అన్నీ ఇన్నీ కావు. కాకుంటే ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలను కాస్త గమనిస్తాము అంటున్నారే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. ముఖ్యంగా చదువులేని ఉపాధ్యాయులు (కనీసం డిగ్రీ కూడా పాస్ అయి వుండరు), పద్ధతి లేని బోధనా విధానం, పిల్లలపై చదువు చెప్పేవిధానంలో వాతలు పెట్టడం, ఎండలో నిలబెట్టడం, చేతుల్ని తిప్పి మరీ కొట్టేయటం లాంటివాటినైనా కాస్త నిషేధిస్తే బాల్యం చదువు అంటే భయపడటం తగ్గిస్తారు.

కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాల్లో ఆలస్యం

-బీసీలకు ప్రోత్సాహకంలో జాప్యంపై ఆందోళన

హైదరాబాద్,జనవరి31ఆర్ఎన్ఎ): కులాంతర వివాహాలు ప్రోత్సాహించాలని మంత్రి ఈటెల రాజేందర్ ఇటీవల ఓ సందర్భంలో సూచించారు. ప్రజల మధ్య అవగాహన పెరిగేలా చూడాల్సిన అసవరం ఉందన్నారు. అలా వివాహం చేసుకునే బీసీలకు ప్రభుత్వ ప్రోత్సాహకం కరువైంది. ఎస్సీలకు ఇస్తున్న ప్రోత్సాహకాల్లో ఐదోవంతు కూడా తమకు అందడం లేదని బీసీలు ఆందోళన చెందుతున్నారు. ఎస్సీలు కులాంతర వివాహాలు చేసుకు న్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నట్టుగానే బీసీలకు కూడా అదేవిధం గా ఇవ్వాలని బీసీలు కోరుతున్నారు.పదిహేను సంవత్సరాలుగా ప్రోత్సాహక సొమ్మును పెంచడం లేదు. ఇప్పటికి రూ.10 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఎస్సీలకు మాత్రం పెంచుతున్నారు. ఇంటి పెద్దలను కాదని కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు గాను ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. బీసీ సంక్షేమ సంక్షేమ శాఖ ద్వారా 10 వేలు ఇస్తుండగా, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా రూ.2.50 లక్షలు ఇస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా బీసీలకు పది సంవత్సరాల క్రితం 5 వేలు ఇవ్వగా, 2010 నుంచి 10 వేలు ఇస్తున్నారు. కానీ ఇంత వరకు పెంచలేదు. ఈ సొమ్ము కోసం కూడా లబ్ధిదారులు జిల్లా కార్యాలయం చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఇచ్చే సొమ్ము కోసం వాటి కోసం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎస్సీలకు మాత్రం ఇచ్చే ప్రోత్సాహాన్ని పెంచుతున్నారు. దీంతో వారికి ప్రయోజనం చేకూరుతున్నది. నిధుల కేటాయింపులో కూడా ఎలాంటి జాప్యం లేదు. మొదట 300 నుంచి 500 వరకు ఇవ్వగా, ఆ తర్వాత వెయ్యి రూపాయలకు పెంచారు. 1991 నుంచి 3 వేలు, 1994 నుంచి పది వేలు ఇస్తున్నారు. మధ్య లో 25 వేలకు పెంచారు. ఇందులో 5 వేలు డీఆర్‌డీఏ ద్వారా 5 వేలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 5 వేలు, బ్యాంకు ద్వారా 5 వేలు రుణం ఇస్తామని చెప్పినా అది అమలుకాలేదు. 2011 నుంచి 10 వేల నుంచి రూ.50 వేలకు పెంచా రు. దీన్ని 2019 నవంబరు నుంచి 2.50 లక్షలకు పెంచారు. ఈ సొమ్మును మొదట లక్షరూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తుండగా, రూ.1.50 లక్షలు వారి పేరిట డిపాజిట్ చేస్తున్నారు. మూడు సంవత్సరాల వరకు ఆ డిపాజిట్ డ్రా చేయకుండా చేశారు.

ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు తృణమూల్ మద్దతు

-ప్రకటించిన టీఎంసీ అధికార ప్రతినిధి ఓబ్రెయిన్

న్యూఢిల్లీ,జనవరి31(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు రోజురోజుకీ వేడెక్కుతున్నాయి. ఈ ఎన్నికల్లో భాజపాకు మద్దతు ఇస్తున్నట్లు అకాలీదళ్(ఎస్ఏడీ) ప్రకటించింది. తాజాగా.. అధికార ఆమ్ ఆద్మీకి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్నట్లు గురువారం ప్రకటించింది. ఈ మేరకు టీఎంసీ అధికార ప్రతినిధి దేరెక్ ఓబ్రెయిన్ ట్వీట్ చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు ఓటేసి గెలిపించాల్సిం దిగా తన ట్వీట్‌లో పేర్కొన్నారు. 'ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటేయండి. రాజేంద్రనగర్ నియోజకవర్గ అభ్యర్థికి ఓటేయండి. కేజీవ్రాల్‌తో పాటు ఆప్ అభ్యర్థులందరికీ ఓటేసి గెలిపించండి' అంటూ ఓబ్రెయిన్ ట్వీట్‌తో పాటు వీడియో కూడా పోస్ట్ చేశారు. ఆప్ గతంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని ఓబ్రెయిన్ అన్నారు. విద్యావ్యవస్థ, ఎలక్ట్రిసిటీ, వైద్యరంగంలో మార్పులు తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ చాలా బాగా పనిచేసిందని ఆయన వీడియో ద్వారా చెప్పుకొచ్చారు. హస్తినలో ఆప్, భాజపా, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోరు ఏర్పడింది. ఇప్పటికే భాజపా, ఆప్ నేతలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నారు. మరోసారి అధికారంలోకి రావాలని ఆప్ ప్రయత్నిస్తుండగా.. ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని భాజపా ఉవ్విళ్లూరుతోంది. ఫిబ్రవరి 8న హస్తినలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 11న ఫలితాలు వెలువడనున్నాయ్.

దోషుల అప్పీల్‌కు అవకాశం ఇవ్వొద్దు

తక్షణం వారిని ఉరితీయాల్సిందే

సమత భర్త, కుటుంబ సభ్యుల వినతి

తీర్పుతో న్యాయం జరిగిందన్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఆదిలాబాద్,జనవరి31(ఆ÷-ఎన్ఎ): కోర్టు విధించిన మరణ శిక్షను అమలు చేయాలని సమత భర్త డిమాండ్ చేశారు. నిందితులకు అప్పీలుకు అవకాశం ఇవ్వొద్దని కోరారు. తీర్పుపై సమత భర్త, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సమత కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేశామని, అన్ని సాక్ష్యాలను కోర్టు ముందుంచామని ఆసిఫాబాద్ ఎస్పీ మల్లారెడ్డి తెలిపారు. ఇలాంటి తీర్పులతో చట్టాలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని, చట్ట పరిధిలోనే నిందితులకు శిక్ష పడిందన్నారు. సమత కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పును వెలువరించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులకూ ఉరిశిక్షను విధిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. గతేడాది నవంబర్ 24న కుమ్రం భీం జిల్లాలో సమతపై షేక్ బాబా, షేక్ షాబుద్దీన్, షేక్ మగ్దూమ్ అనే ముగ్గురు వ్యక్తులు అత్యాచారం జరిపి హత్య చేసిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తీర్పు ద్వారా సమత కుటుంబానికి న్యాయం జరిగిందని అనుకుంటున్నానని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సమత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా జిల్లాల్లో కూడా షీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని రేఖానాయక్ కోరారు. సమత కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పును వెలువరించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులకూ ఉరిశిక్షను విధిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది.

గాంధీ ఆశయాలను కొనసాగించడమే నివాళి: దత్తాత్రేయ

హైదరాబాద్,జనవరి31(ఆ÷-ఎన్ఎ): శాంతి అహింసలను బోధించిన గాంధీజీ ఆదర్శాలు ఎప్పటికీ అనుసరణీయమని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆయన అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మ హానుభావుడని అన్నారు. బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి దత్తాత్రేయ నివాళి అర్పించారు. దేశ పౌరులు, యువత గాంధీ ఆశయాల కోసం కృషి చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. గాంధీజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

పదికే భోజనం ప్రారంభించిన శివసేన

ముంబయి,జనవరి31(ఆ÷-ఎన్ఎ): గణతంత్ర దినోత్సవం సందర్భంగా శివసేన ప్రభుత్వం.. శివ భోజనం అనే పథకాన్ని ప్రారంభించింది. నిరుపేదలకు రూ. 10కే భోజనం అందించాలనేది ఈ పథకం ఉద్దేశం. అయితే శివ భోజనం పథకాన్ని మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లోనే పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. పుణెలోని శివ భోజనం కేంద్రం వద్ద జనాలు ఎగబడి పోతున్నారు. సుమారు 500ల మంది వచ్చి క్యూలో నిల్చుంటున్నారు. వీరిని నిలువరించేందుకు కేంద్రం నిర్వాహకులకు సాధ్యమవుతలేదు. దీంతో పోలీసులను పిలిపించి.. ప్రతి ఒక్కరూ క్యూలో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల మధ్య శివ భోజనం అందుబాటులో ఉంటుంది. రెండు చపాతీలు, ఒక కప్పు అన్నం, ఒక కూరగాయ, ఒక కప్పు పప్పును సరఫరా చేస్తున్నారు. నాణ్యతతో కూడిన భోజనం వడ్డిస్తుండడంతో ఆ కేంద్రాల వద్దకు జనాలు భారీగా చేరుకుంటున్నారు.

మరోమారు మిర్చిరైతులకు దగా

హైదరాబాద్, జనవరి 31:మిర్చి రైతులు మరోమారు దగా పడ్డారు. దారుణంగా ధరలు పతనం కావడంతో ఆందోళన చెందుతున్నారు. ఏకంగా మూడు నుంచి ఐదువేల వరకు ధరలను తగ్గించడంతో వరగంల్,ఖమ్మం మార్కెట్లో రైతులు ఆందోళనకు దిగారు. అయినా ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆరుగాలం పండించిన పంటలకు ధరలు దక్కకపోవడం,వ్యాపారులు కుమ్మక్కు అయి పంటలకు ధరలు నిర్ణయించడం వంటి చర్యలు రైతులను కుదేలు చేశాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో మిర్చి పంట గణనీయంగా ఉత్పత్తి జరిగితే ఆనందించి రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. నిజానికి పంటలు పండితే ఆ పంటలను మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేస్తే రైతులకు అంతకన్నా ఆనందం లేదు. కానీ పంటపండించిన రైతులను బిచ్చగాళ్లకన్నా అధ్వాన్నంగా చూస్తూ, వారు ఆగ్రహిస్తే కేసులు పెడుతున్న వైనం సరికాదు. రైతులను ఉద్ధరిస్తామని ప్రకటించిన నేతలు మిర్చి కొనుగోళ్ల విషయంలో ప్రకటించిన మద్దతు ధరలు చూస్తే రైతుకు ఊరట అన్నది ఇక దక్కదని తేలిపోయింది. రాష్ట్రంలో శీతల గిడ్డంగుల కొరత ఉన్నందున దేశంలో అందుబాటులో ఉన్న గిడ్డంగుల్లోకి మిర్చిని తరలించేందుకు చర్యలు చేపట్టాలి. విదేశాలకు ఎగుమతి చేసేందుకు కేంద్ర వాణిజ్య శాఖ చర్యలు చేపట్టాలి. విదేశాల నుంచి మిర్చి దిగుమతులను నిషేధించాలి. ప్రధానంగా ఆహార ధాన్యాల దిగుమతులను నిషేధించి దేశీయంగా ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తేనే రైతులకు ఊరట దక్కుతుంది. ఇప్పటికే మార్కెట్‌కు మిర్చి పెద్దఎత్తున తరలివస్తోంది. సరుకును ఉంచడానికి స్థలం సరిపోవడం లేదు. పదుల సంఖ్యలో ఉన్న శీతలగిడ్డంగులన్నీ నిండిపోయాయి. మార్కెటకు ధాన్యం విరివిగా తరలివస్తున్నా మద్దతు ధరలు దక్కడం లేదన్న రైతులే ఎక్కువగా కనిపిస్తున్నారు. దీనికితోడు అమాంతంగా ధరలు తగ్గించడంతో రైతులు ఆందోళన చెందారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా అంతిమంగా వ్యాపారులదే పైచేయిగా మారుతోంది. వారు చివరగా నిర్ణయించిన ధరలే అమలువుతున్నాయి. సిసిఐ,మార్క్‌ఫెడ్‌లు ఏనాడు పూర్తిస్థాయిలో కొనుగోళ్లు చేయడం లేదు. చేసినా అంతంతమాత్రంగానే ఉంటాయి. దీంతో మార్కెట్లలో ధరలను ప్రభుత్వాలు నిర్ణయించినా, ప్రత్యేక ఏర్పాట్లు చేసినా ఏదో ఒక కారణంతో తక్కువ ధరలకే వ్యాపారులు కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో ఆరుగాలం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలన్నవి కేవలం నామామాత్రంగానే సాగుతున్నాయి. మార్కెట్లో మిర్చి ధరలు మందుతున్నా రైతులకు మాత్రం ధరలు దక్కక పోవడం ప్రభుత్వాల వైఫల్యం తప్ప మరోటి కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ పాలసీని అమలు చేసి రైతులకు న్యాయం చేయాల్సి ఉంది. మిరప పంట ఫిబ్రవరి నుంచి మార్కెట్‌లోకి రావడం మొదలయ్యిందీ వ్యాపారులు రేట్లను అమాంతం దిగ్గోశారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ఉన్న పంటలకే రేటు రాని విపత్కర పరిస్థితులు తాండవిస్తుంటే ఎంఎస్‌పి లేని మిర్చి వంటి వాణిజ్య పంటల విషయంలో మరింతగా దళారులు, వ్యాపారులు రైతుల రక్తం పీలుస్తున్నారు. ప్రభుత్వం వ్యాపారుల పక్షం వహించడంతో ధరలు పడగొట్టి రైతులను మూడు మాసాలుగా అడ్డూ అదుపూ లేకుండా దోపిడీ చేస్తున్నారు. కేంద్రం అట్టహాసంగా ప్రతిపాదించిన మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం మరీ ఘోరంగా ఉ ందనడంలో సందేహం లేదు. మిర్చి సేకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నడవాల్సి ఉండగా అలాంటి విధానం అమలు కావడం లేదు. పంటలను కొనుగోలు చేయడం నుంచి ధరల వరకు జాతీయ విధానం రావాలి. అప్పుడే రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయం జూదంగా మారడానికి ప్రభుత్వ విధానాలే కారణం. మిర్చి, కంది రైతులను పూర్తిస్థాయిలో ఆదుకునేలా ప్రయత్నాలు చేసి ఉంటే బాగుండేది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో రైతుల పంటలు కొనేలా ఓ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ఉంటే రైతులకు భరోసా దక్కేది. మొత్తంగా తాజా పరిస్థితుల నేపథ్యంలో కంది రైతులు కంది పోయారు. మిర్చి రైతుల కంట్లో కారం కొడుతున్నారు. ఈ రెండు ధాన్యాలకు సంబంధించిన ధరలు రైతన్నలను కుంగదీసాయి. అయినా ప్రభుత్వంలో ఉన్నవారికి, విపక్షంలో ఉ న్నవారికి కూడా చీమకుట్టినట్లుగా లేదు. కంది, మిర్చి త్వరలో రానున్న పరిధాన్యం కొనుగోళ్లపై కీలక నిర్ణయం తీసుకుందామన్న స్పృహ రావడం లేదు. అమ్మకోవడానికి దిక్కులేక మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ తదితర మార్కెట్లకు కప్పలుతెప్పలుగా మిర్చి అమ్మకానికి వస్తుండటంతో కొనుగోలు చేసేవారు కరవయ్యారు. రోజురోజుకూ ధరలు పడిపోతుండడంతో రైతన్న రగిలిపోతున్నాడు. నాలుగు మాసాల పాటు దుక్కిదున్ని నాటువేసి కంటికిరెప్పలా సాకిన పంటను అమ్మకానికి తెచ్చి ధరలేకపోవడంతో ఆగ్రహంతో కొందరు రైతులు మిర్చిని తగలబెట్టి తమ నిరసన తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే మిర్చి అధికంగా పండడం ఖమ్మం, మహబూబాబాద్, గుంటూరు తదితర మార్కెట్లలో కొలుగోళ్లు నిలిచిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే తెలంగాణలో అతిపెద్ద మార్కెట్ వరంగల్ మార్కెట్‌కు మిర్చి రాక గణనీయంగా పెరిగింది. గిట్టుబాటు ధరలు లేక, ఉన్నా కొనేవాళ్లు రాక రైతులు నానాయాతన పడుతున్నారు. మిర్చి అమ్ముకుంటే కనీసం ఖర్చులు కూడా రావడం లేదు. ఎగుమతి వ్యాపారులు ధరలు ఇష్టారాజ్యంగా తగ్గిస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని గోదు వెళ్లబోసు కుంటున్నారు. మార్కెట్లో మిర్చి ధరలు మందుతున్నా రైతులకు మాత్రం ధరలు దక్కక పోవడం ప్రభుత్వాల వైఫల్యం తప్ప మరోటి కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ పాలసీని అమలు చేసి రైతులకు న్యాయం చేయాల్సి ఉ ంది.

టెక్స్‌టైల్ పార్క్ కోసం ఎదురుచూపు

దాంతోనే ఉపాధి పెరుగుతుందని భావన

వరంగల్ జంపఖానాలకు ప్రాచుర్యం కల్పించాలని వినతి

వరంగల్,జనవరి31ఆర్ఎన్ఎ): వరంగల్టెక్స్‌టైల్ పార్క్ ఎప్పుడు పూర్తవుతుందా అని అటు నేతన్నలు ఇటు నిరుద్యోగ యువత ఎదురు చూస్తోంది. గతంలో ఓ వెలుగు వెలిగిన ఆజాంజాహి మిల్లు మూతపడ్డ తరవాత దశాబద్దాల కాలనికి మళ్లీ నేతన్నలకు మంచి రోజులు వస్తున్నాయని భావించారు. ఈ దశలో టెక్స్‌టైల్ పార్క్‌లో వివిధ దేశాల పెట్టుబడికి కూడా అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు వరంగల్ చేనేతకు ప్రసిద్ది. అలాగే వరంగల్ జైలులో జంపఖానాలు నేస్తారు. జంపాఖానాలు అనగానే మొదటగా గుర్తుకు వచ్చేది వరంగల్. వీటి ఉత్పత్తిలో వరంగల్ లోని కొత్తవాడకు మంచి గుర్తింపు ఉంది. కొత్తవాడ నేతన్నల మగ్గాల్లో తయారైన కళాత్మక దర్రీలకు మంచి డిమాండు ఉ ండేది.దేశ విదేశాల గుర్తింపు పొందాయి ఈ దర్రీలు.చేనేత కార్మికులు తయారు చేయడంతో వీటి అమ్మకాలు భారాగా ఉ ండేవి. వరంగల్ కొత్తవాడలో తయారు చేసిన కార్పెట్లకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. వరంగల్ నుంచి దర్రీలు కెనడా, యూఎస్, జర్మనీ, సింగపూర్, ఆస్ట్రేలియా ఎగుమతి అయ్యేవి. ఇక మన దేశంలో హైదరాబాద్, ఢిల్లీ, కొల్ కతా, చైన్నై, బెంగళూర్ వంటి నగరాల్లో కూడా వరంగల్ కొత్త వాడ జంపాఖానాలకు మంచి డిమాండ్ ఉంది. దర్రీలను తయారు చేయడమంటే ఆశామషి కాదు. ఎంతో ఓర్పుతో.... శ్రమతో వీటిని తయారు చేస్తారు. రోజు ఒక్కో నేతన్న గట్టిగా పనిచేస్తే నాలుగు దర్రీలను నేస్తారు. ఒక్కో దర్రీ ఖరీదు 300 రూపాయలు ఉంటుంది. ఇలా కొత్తవాడలో మొత్తం ఐదు వేల కుటుంబాలు ఈ దర్రీల తయారీపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి.

సంప్రదాయ వృత్తి వదలక చాలా కుటుంబాలు ఈ వృత్తి పైనే ఉపాధి పొందుతున్నాయి. వరంగల్ లోని కొత్తవాడ ప్రాంతం దర్రీల తయారీకి పెట్టింది పేరు. వరంగల్ కొత్తవాడ నేతన్న 1885 బ్రిటిష్ పాలన కాలంలో తయారు చేసిన దర్రీ ఇప్పటికి లండన్ మ్యూజియంలో భద్రంగా వుంది. నిజాం కాలంలో కూడ ఇక్కడ తయారైన జంపాఖానలకు మంచి అదరణ వుంది. ఇప్పటికి దర్రీల తయారీనే నమ్ముకుని జీవిస్తున్నారు కొత్తవాడ చేనేత కార్మికులు. నాణ్యమైన దర్రీలు తయారీలో కొత్తవాడ నేతన్నలు మంచి గుర్తింపు పొందారు . గతంలో ఇక్కడ పిట్ట రాములు అనే నేత కార్మికుడు తయారు చేసిన దర్రీకి జాతీయస్థాయిలో అవార్డు సైతం దక్కింది. మారుతున్న కాలానికి అనుగూణంగా వేరైటీ డిజైన్లలో దర్రీల తయారు చేస్తున్నారు. ఇంతటి గుర్తింపు సాధించిన జంపాఖానాలను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం ఇక్కడి నేతన్నకు మొఖం చాటేస్తుంది. కొత్తవాడకు దేశంలోనే తొలిసారిగా చేనేతకు జియో గ్రాఫికల్ ఇండికేషన్ లభించింది. అయితే కొత్తవాడ జంపాఖానాలకు ఇంత ప్రఖ్యాతి ఉ న్నప్పటికీ... చేనేత పనులు అంతరించిపోతున్న సమయంలో జీఐ టాగ్ లభించినా వారికి ప్రయోజనం లేకుండా పోయిందంటున్నారు నేతన్నలు. ప్రస్తుతం చేనేత ఉత్పత్తులను తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ కార్పోరేటివ్ సొసైటీ.... కొనుగోలు చేస్తోంది. అయితే ఈ దర్రీలకు మార్కెట్లో అంతగా డిమాండ్ ఉండటం లేదని... వీటి స్థానంలో వేరే వస్త్రాలు తయారు చేయాలని చెబుతుండటంతో కొత్తవాడ నేతన్నలు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ లో మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. అయితే అందులో అందులో విదేశీ కంపెనీలకు ప్రాధాన్యం ఉంటుంది. దీనివల్ల చేనేత చేతి వృత్తుల వారికి పెద్దగా ప్రయోజనం ఉ ండదు. పవర్ లూమ్స్‌కే అధిక ప్రాధాన్యం ఉంటుందంటున్నారు నేతన్నలు. ఒకప్పుడు కొత్తవాడ దర్రీలు ఏడాదికి 40 కోట్ల రూపాయల టర్నోవర్ ఉండేది. గత ప్రభుత్వం కొత్తవాడ నేతన్నలు తయారు చేసిన జంపాఖానాలు కొనటం వల్ల తమకు ఉపాది మెండుగా దొరికిందని ప్రస్తుతం దర్రీల కొనుగోలు ప్రభుత్వం నిలిపివేయటంతో కేవలం 2 కోట్ల టర్నోవర్ మాత్రమే చేస్తున్నమంటున్నారు నేతన్నలు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కొత్తవాడ నేతన్నలపై చిన్న చూపు చూడకుండా వీరి చేనేత ఉత్పత్తులు మార్కెట్ లో చెలామణి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తుంది.

పర్యావరణ విధ్వంసానికి పరాకాష్ట

ఆందోళన కలిగిస్తున్న చలిగాలుల తీరు

ప్రకృతిని పాడుచేసుకుంటే వచ్చే ముప్పు

ఆందోళన వ్యక్తం చేస్తున్న పర్యావరణవేత్తలు

హైదరాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): వాతావారణ విధ్వంసం వల్లనే విపరీత పరిణామాలు ఏర్పడుతున్నాయని పర్యావర ణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవులు తమకుతాముగా ఉత్పాతాలను ఆహ్వానిస్తున్నారని అంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులపై పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గాలి,నీరు,ప్రకృతి విధ్వంసం వల్ల వస్తున్న మార్పులు ఇవని అన్నారు. గడచిన కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. విపరీతమైన చలిగాలుల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.

రాత్రివేళలతో పాటు చివరికి మధ్యాహ్న సమయాల్లోనూ చలి వణికిస్తోం ది. కనీవినీ ఎరుగని శీతల గాలులతో అమెరికా వణికిపోతోంది. మామూలుగానే శీతాకాలంలో చల్లగా ఉండే దేశం ఈసారి గడ్డకట్టుకుపోతోంది. పోలార్ వొర్టెక్స్ ప్రభావం కారణంగా ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న గాలులతో అనేక రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 65 డిగ్రీల ఫారన్‌హీట్ అంటే మైనస్ 53 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి.

ఎముకలు కొరికేలా ఉన్న చలికి అమెరికాలోని పలు ప్రాంతాల్లో ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఆరుబయట వాతావరణంలో కొద్దిసేపు ఉన్నా పలు రకాల వైకల్యాలు తలెత్తి ప్రాణాల మీదికి వచ్చే (హైపోథెర్మియా) పరిస్థితి ఉంది. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు. పెద్ద సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. రైళ్లు నడవాలన్నా వీల్లేని రీతిలో పట్టాలపై హిమపాతం పేరుకుపోతోంది. కొన్నిచోట్ల బస్సులనే తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలుగా మార్చారు. రికార్డుల్ని తిరగరాసేలా హిమపాతం నమోదు కావచ్చని భావిస్తున్నారు. ఇళు విడిచి బయటకు రావద్దని ప్రభుత్వం సూచించింది. అలాగే తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో చలి ప్రాణాంతకంగా మారింది. రాష్ట్రంలో పలుచోట్ల చలి పులి ఇంకా పంజా విసురుతూనే ఉంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోతున్నాయి. అనేకచోట్ల కురుస్తున్న పొగమంచు జనజీవితాన్ని అతలాకుతలం చేస్తోంది. సాధారణంగా జనవరి నెలాఖరు నాటికి చలి తీవ్రత తగ్గి ఎండలు మొదలవుతాయి. కానీ ఈసారి అందుకు భిన్నమైన పరిస్

పవర్ లేని ప్రాదేశిక పదవులు

-ఉత్సవవిగ్రహాలుగా ఎంపిటిసి,జడ్పీటిసిలు

నిజామాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): విధులు, నిధులు లేని కారణంగా ఎంపిటిసి, జడ్పీటిసిలు నామమాత్రంగా ఆరోవేలుగా అందరికి చులకనగా కనిపిస్తున్నారు. ప్రజల ఓట్లతో నేరుగా గెలిచిన ఎంపీటీసీ,జడ్పీటిసి సభ్యులకు తమకంటూ ప్రత్యేక నిధులు లేకపోవడంతో ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో వారు తమకంటూ ఏ పనిని చేయించే స్థోమత లేని ఉత్సవ విగ్రహాలుగా మారారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు తీర్చలేక ప్రజల్లో తలెత్తుకోపోతున్నారు. దీంతో మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. మండల పరిషత్ ఒక్కప్పుడు నిధులతో కళకళలాడేది. నిధులు లేకపోవడంతో మండల పరిషత్ బోసిపోతుంది. నిధుల జాడలేక ఎంపీటీసీలు సైతం ముఖం చాటేస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశం రోజు మినహ మిగితా రోజుల్లో మండల పరిషత్ కార్యాలయం బోసిపోతుం ది. మండల పరిషత్ గతంలో జిఆర్జిఎఫ్ జనరల్ ఫండ్ ఎస్ఎఫ్సీ 14 ఆర్థిక సంఘం నిధులతో కలిసి ప్రతీ సంవత్సరానికి రూ. 50 లక్షలు పైగా నిధులు వి డుదలయ్యేవి. దీంతో గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, అంతర్గత రోడ్ల నిర్మాణాలు చేపట్టేవారు. ప్రస్తుతం ఒక్కదానికి కూడా నిధులు రాలేని పరిస్థితి నెలకొంది. ఎంపీటీసీలు నామమాత్రంగా కొనసాగుతున్నారు. ఎంపీటీసీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని సీఎం కేజీఆర్ ప్రకనటలు చేసినా రూపాయి కూడా రాలేదు. సర్పంచ్‌లతో సమానంగా నిధులు కేటాయించాలని పలుమార్లు సభా దృష్టికి తీసుకవచ్చిన పట్టించుకునే వారు కరువయ్యారు.

పోలీస్‌శాఖలో వెక్కిరిస్తున్న ఖాళీలు

-పనిభారంతో సిబ్బందికి ఇబ్బందులు

కామారెడ్డి,జనవరి31(ఆర్ఎన్ఎ): పోలీస్‌శాఖలో ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. పోలీస్‌శాఖ లో ఖాళీలను భర్తీ చేయడంపై ఉన్నతాధికారులు ప్రతీ సంవత్సరం చర్యలు తీసుకోవాల్సి ఉండగా నిర్లక్ష్యంతో రెండు, మూడు సంవత్సరాలకోసారి రిక్రూట్‌మెంట్ నిర్వహి స్తున్నారు. రిక్రూట్ అయిన తరువాత పోస్టింగ్ ఇచ్చే వరకు దాదాపు రెండు సంవత్సరాల కాలం గడుస్తుంది. దీంతో ఖాళీలమీద ఖాళీలు ఏర్పడుతున్నాయి. ఖాళీలు భర్తీ కాకముందే మళ్లీ ఖాళీలు వచ్చి పడుతున్నాయి. ఉద్యోగ విరమణ, ఇతర కారణాలతో పోలీస్‌శాఖలో ఖాళీలు ఏర్పడుతున్నాయి. ఖాళీలు ఏర్పడిన నిష్పత్తిలో భర్తీ చేయడం లేదు. దీంతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అధికా రులపై పనిభారం పెరిగి ఆందోళన చెందుతున్నారు. ఉ న్నతాధికారుల ఆదేశాలను బేఖాతార్ చేయకుండా సీన్సియర్‌గా పనిభారం ఎక్కువైనా విధులు నిర్వహిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ప్రతీ పోలీస్‌స్టేష న్‌లో సిబ్బంది కొరత వెక్కిరిస్తుంది. సిబ్బంది నియ మాకాల పట్ల ఉన్నతాధికారులు చోరవ చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కామారెడ్డి జిల్లాలో దాదాపు 550 వరకు పోలీస్ కానిస్టేబుళ్లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 350 వరకే ఉన్నారు. 110 మంది హెడ్ కా నిస్టేబుళ్లు ఉండాల్సి ఉండగా.. 90 మంది మాత్రమే ఉన్నారు. 20 హెడ్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉ న్నాయి. దీంతో ఉన్న పోలీస్ కానిస్టేబుళ్లపై, హెడ్‌కానిస్టేబుళ్లపై పని భారం పడుతోంది. అటు పోలీస్ విధులతోపాటు ఇటు కేసుల దర్యాప్తుల భారంతో వారు సతమతం అవుతున్నారు. ÷రిళిజురోజుకూ పనిభారంతో కిందిస్థాయి పోలీసులు నలిగిపోతున్నారు. ఉన్నతాధికారులు మా త్రం పనిభారాన్ని తగ్గిం చేందుకు చర్యలు తీసు కోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు కింది స్థాయి సిబ్బంది ఉన్నతాధికారులకు చెప్ప లేక వారిలో వారే కుమిలి పోతున్నారు. ఉన్న సిబ్బందితోనే పట్టణాల్లో, మండలస్థాయి పోలీస్‌స్టేషన్లలో పోలీస్ అధి కారులు ఉన్నవారితోనే కాలం వెల్లదీస్తున్నారు. సిబ్బంది కొరత, పనిభారం, వరుస ఎన్నికలు, ఆయా పార్టీల ఆందోళనలు, నిరసనలతో కుటుంబ సభ్యులకు సమాయాన్ని కేటాయించలేని పరిస్థితులు నెలకొంటు న్నాయి. విధుల్లోనే ఎక్కువ సమయాన్ని గడుపుతూ మాన సికంగా ఆందోళనకు గురవుతున్నారు. కుటుంబ సభ్యుల, బంధువుల పంక్షన్లకు వెళ్లలేని పరిస్థితి పోలీసులకు నెలకొంది. రోజుకో కొత్త టాస్క్‌తో పోలీసులు కాలం వెల్లదీస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన నుంచి కేసు నమోదు చేయడం, విచారణ.. మొద లుకొని కోర్టులో కేసు విచారణ పూర్తయ్యే వరకు పోలీస్ అధికారులకు, సిబ్బంది విధులు నిర్వహించాలి. పెండింగ్‌లో ఉండే కేసులపై వివరణ ఉన్నతాధికారులకు ఇవ్వాలి. ప్రతినెలా జరిగే క్రైమ్ సమావేశల్లో ఉన్నతాధికా రుల చివాట్లను తినాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.

పచ్చదనంతో పల్లెలు మెరవాలి

పారిశుధ్యానికి ప్రాదాన్యం ఇవ్వాలి

అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్

వరంగల్ అర్బన్ ,జనవరి31(ఆర్ఎన్ఎ): పచ్చదనం పరిశుభ్రత పల్లె ప్రగతి లక్ష్యం కాబట్టి చిన్న గ్రామపంచాయతీలలో స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎంపీడీఓ,ఎంపి ఓ ఏ.పి.ఓలతో కలేకరెట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా కలెక్టర్ పల్లె ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ రకాల పనుల ప్రగతిని సమీక్షించారు. జిల్లాలోని 130 గ్రామ పంచాయతీలలో 97 గ్రామపంచాయతీలకు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేయగా మిగితా 33 చిన్న గ్రామ పంచాయతీలలో కూడా స్వచ్ఛ ఆటోలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే సంబంధిత ఏజెన్సీలతో కొటేషన్ తెప్పించినందున ఏ వాహనాలు కొనుగోలు చేసుకుంటారో సర్పంచులకు ట్టి వివరాలను పంపించాలని డి పి ఓ ను ఆదేశించారు. పంచాయితీ స్థాయిలో గ్రామ సభ తీర్మానం పంపించిన వారికి వారి నిధులను బట్టి స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేసేందుకు కసరత్తు చేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. 100 శాతం 50 శాతం 35 శాతం నిధులతో కొనుగోలు చేసే జి పి లను గుర్తించి అవసరమైన బ్యాంకు లోన్ కు డాక్యుమెంటేషన్ పూర్తి చేసి బ్రాంచ్ మేనేజర్ లకు అందజేయాలని ఎంపి ఓ ఎంపీడీఓ లను ఆదేశించారు. కొనుగోలు చేసిన ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ల కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఫిబ్రవరి 10 లోగా పూర్తి చేయని పక్షంలో డి పి ఓ ఏం పి ఓ ఎంపీడీఓ బాధ్యులను చేసి తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ప్రతి జి పి కి డంపింగ్ యార్డు తప్పని సరిగా ఉండాలని నిర్దేశిరచిన లక్ష్యం మేరకు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు స్థల సమస్య ను వెంటనే పరిష్కరించి పనులను చేపట్టాలని ఆదేశించారు. మంజూరైన స్మశాన వాటికల ను నిర్దేశిరచిన ప్రకారంగా పూర్తి చేయాలన్నారు వివిధ అభివృద్ధి దశలో గల పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ నర్సరీలో రూపొందించిన హరిత ప్రణాళిక ప్రకారంగా లక్ష్యం మేరకు మొక్కలను పెంచేందుకు కృషి చేయాలన్నారు కొత్తగా పెంచే మొక్కల కోసం అవసరమైన విత్తనాలను సిద్ధం చేసుకోవాలన్నారు గ్రామ సెక్రెటరీ, ఏం.పి.ఓ విత్తనాలను సేకరించి ఇచ్చే బాధ్యత ఉందని చెప్పారు. నర్సరీలలో గేట్, సైన్ బోర్డు చేతి పంపు ప్రహరీ గోడ క్యాటిల్ ట్రాప్ తప్పని సరిగా ఉండాలన్నారు బ్యాగు ఫీలింగ్ పూర్తి చేస్తే సరిపోదని అందుకు తగ్గట్టుగా సరిపోను మొక్కలు పెంచేందుకు విత్తనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా కూలి చెల్లింపులు చేస్తేనే అన్ లైన్ లో ప్రగతి చూపిస్తుందని అన్నారు. డంపింగ్ యార్డు వద్ద తడి పొడి చెత్త వేర్వేరు చేసే షెడ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంకుడు గుంతలు నిర్మాణాలలో ప్రగతి సాధించేందుకు గతంలో ఎంపీడీఓ లే 15 రోజుల కొకసారి నిర్దేశిరచిన లక్ష్యాలను పూర్తి చేస్తామని ఒప్పుకున్నారని నిర్దేశిరచిన లక్ష్యం మేరకు పూర్తి చేయలని ఆదేశించారు. ప్రగతి లో రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్న జిల్లా ను మొదటి స్థానం వచ్చినందుకు కలెక్టర్‌ను సన్మానించారు. సమావేశం లో జడ్పీ సి ఇ ఓ ప్రసూన రాణీ, డిపీఓ మహిమూద్ డిఆర్డి ఓ రాము తదితరులు పాల్గొన్నారు.

భగభగమండే సూర్యుడి చిత్రాలు విడుదల

న్యూఢిల్లీ,జనవరి31(ఆర్ఎన్ఎ): భగభగ మండే భానుడి తాజా చిత్రాలను డానియల్ కే ఇన్నోయి సోలార్ టెలిస్కోప్ రిలీజ్ చేసింది. ఆ టెలిస్కోప్ విడుదల చేసిన హై రెజల్యూషన్ చిత్రాలు.. సూర్యుడి ఉపరితల లక్షణాలను వెల్లడిస్తున్నాయి. 8 లక్షల 70 వేల మైళ్ల వైశాల్యం ఉన్న సూర్యుడు.. భూమి నుంచి 149 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉన్నాడు. అయితే డానియల్ టెలిస్కోప్ తీసిన ఆ భానుడి తాజా చిత్రాలు ఎన్నో విశేషాలు వెల్లడిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉపరితలంపై కనిపిస్తున్న కణం లాంటి రూపాలు.. సూర్యుడిపై కోకొల్లలు ఉన్నాయి. అవి ఒక్కొక్కటి అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రమంత సైజు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఆ కణాల నుంచి భారీ స్థాయిలో వేడి ఉత్పన్నమవుతున్నది. వాటి నుంచే వాయువులు కూడా వెలుబడుతున్నాయి. అత్యంత తేజోవంతంగా వెలుగుతున్న ప్రాంతం నుంచే సూర్యుడి వేడి పుడుతున్నట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. ఆ కణాలకు సమీపంలో ఉన్న నల్లటి ప్రాంతంలో.. ప్లాస్మా చల్లబడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. హవాయిలో ఉన్న డానియల్ ఆబ్జర్వేటరీ ద్వారా సూర్యుడి ప్రవర్తనకు సంబంధించిన లోతైన అధ్యయనం జరగనున్నట్లు చెప్పారు. అంతరిక్ష వాతావరణానికి సంబంధించిన అనేక అంశాలను విశ్లేషించనున్నారు.

జాతరకు వచ్చే భక్తులకు పటిష్ట ఏర్పాట్లు

ట్రాఫిక్ చిక్కులు లేకుండా ముందస్తు చర్యలు

ములుగు,జనవరి31(ఆర్ఎన్ఎ): ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. గత జాతర అనుభవాలను దృష్టి లో పెట్టుకొని మేడారం జాతర ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్లు వివరించారు.మేడారం జాతరకు వచ్చిన భక్తులు దర్శనం మధ్యలో అరగంట వ్యవధి ఉండేదని, ఈ జాతరలో భక్తులు నిరంతరాయంగా తల్లులను దర్శించుకొనేలా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా భక్తులను త్వరగా బయటకు పంపిస్తామన్నారు. స్నానఘట్టాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేసి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు చేపట్టినట్లు తెలిపారు. ములుగు-మేడారం మధ్య 330 సీసీ కెమెరాలు, 20 పీటీజెడ్ కెమెరాలను అమర్చామన్నారు. దేవాలయం నుం చి జంపన్నవాగుకు వెళ్లే ప్రధానమార్గానికి ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగించి రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను రోడ్డుపై నిలుపరాదని విజ్ఞప్తి చేశారు. వరంగల్, పస్రా మీదుగా ప్రైవేటు వాహనాలు ఊరట్టం చేరుకుంటాయని, ఆర్టీసీ, పాస్ కలిగిన ప్రైవేటు వాహనాలు తాడ్వాయి మీదుగా మేడారానికి చేరుకుంటాయని పోలీసులు వెల్లడించారు. కరీంనగర్, మహదేవ్‌పూర్, అదిలాబాద్, మహారాష్ట్ర, కాళేశ్వరం నుంచి వచ్చే వాహనాలు కాటారం మీదుగా కాల్వపల్లి చేరుకుంటాయని, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వాహనాలు కొండాయి మీదుగా ఊరట్టం చేరుకుంటాయన్నారు. ప్రధాన రహదారుల్లోని పార్కింగ్ ప్రదేశాల్లో 1800 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు తమ ముందు వెళ్లే వాహనాలను ఓవర్‌టేక్ చేయొద్దని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. పస్రా, ములుగు మొదలుకొని వరంగల్ వరకు ప్రతి 4 కిలోమీటర్లకు పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేడారం-పస్రా మధ్య ప్రతి రెండు కిలోమీటర్లకు పోలీస్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ క్యాంపు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ద్విచక్ర వాహనంపై రహదారిలో పర్యటించి ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటారని, ట్రాఫిక్ జామ్ తలెత్తితే కమాండ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చి క్లియర్ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు విశ్రాంతి కోసం ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని, అక్కడ మాత్రమే వాహనాలను నిలుపాలని అన్నారు.జాతరకు వచ్చిన వా హనాలు బయ్యక్కపేట, కామారం, భూపాలపల్లి, కమలాపురం మీదుగా కిట్స్ కాలేజీకి చేరుకొని జాతీయ రహదారి బైపాస్ మీదుగా వెళ్తాయని తెలిపారు.

అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ

మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరలో అగ్నిమాపక శాఖ ప్రత్యేక సేవలందించనుంది. 11 ఫైరిరజన్‌లను ఏర్పాటు చేయడంతోపాటు 220 మంది సిబ్బందిని వినియోగించనున్నట్లు వరంగల్ డివిజనల్ ఫైర్ ఆఫీసర్ ఎం భగవాన్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే ములుగు ఫ్లై÷ర్ స్టేషన్‌కు సంబంధించిన ఇంజన్ ఈ నెల 3వ తేదీ నుంచి సిబ్బంది సేవలను అందిస్తున్నారని వివరించారు. వారం రోజుల్లో మేడారం జాతర ప్రారంభమతున్న నేపథ్యంలో అందుబాటులో ఉంచామన్నారు. రద్దీ ఉండే ప్రాంతాల నుంచి త్వరగా వెళ్లేలా వీటిని ఉపయోగించునున్నట్లు ఆయన వివరించారు. చిలకలగుట్ట, వనదేవతల గ్దదెల ప్రాంతం, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, హెలిప్యాడ్, వీవీఐపీ వెహికిల్స్ వద్ద, నార్లాపూర్, చింతల్ క్రాస్, తాడ్వాయి వద్ద తమ్గ ÷రిరజన్లు అందుబాటులో ఉంటాయని భగవాన్‌రెడ్డి తెలిపారు. ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చిపుచ్చుకునే క్రమంలో వైర్‌లెస్ సెట్లను వాడుతున్నట్లు తెలిపారు. ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన భక్తులకు సూచించారు.

సకాలంలో అందని సాగుసాయం

నిధుల విడుదల కోసం అన్నదాతల చూపు

ఖమ్మం,జనవరి(ఆర్ఎన్ఎ): రైతులకు సాగు భరోసా కల్పించేలా.. వారికి అండగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద అందజేసేందుకుచేపట్టిన రైతుబంధు అన్నదాతలకు సకాలంలో అందడం లేదు. రబీ సీజన్ కూడా ప్రారంభమైన నాటినుంచి ఇంత వరకు రైతుబంధు పథకానికి సంబంధించి పంటల సాయం పెట్టుబడి రైతులకు అందలేదని అన్నదాతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన నగదుపంటల సమయం ముగుస్తున్నరైతులకు అందకపోవడంతో అన్నదాతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల సీజన్ సమయంలో పెట్టుబడి సాయం అందుతుందన్న చిరుఆశతో ఎదురుచూసిన రైతులకు కన్నీరే మిగిలిందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఖరీఫ్, రబీ పంటల సాగు సమయంలో పెట్టుబడి సాయం కింద నగదు అందజేసేలా రెండు సంవత్సరాల క్రితం ప్రతిష్టాత్మక పథకాన్ని రూపొందించింది. అయితే ఈ పథకం ప్రవేశపెట్టిన తొలిన్నాళ్లలో ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన అమలు చేసి తొలివిడత చెక్కుల రూపంలో అన్నదాతలకు అందజేసింది. ఆ తర్వాత వారి బ్యాంకు ఖాతా నెంబర్లు, ఇతర వివరాలు పూర్తిస్థాయిలో అన్‌లైన్ చేసి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసింది. దీంతో ఈ పథకంపై ఆశలు పెంచుకున్న రైతులకు ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి రైతు బంధు దక్కకపోవడంతో నిరాశే మిగులుతోంది. తొలుత రైతు బంధు పథకం కింద ఎకరానికి రూ.8వేలను రబీ సమయంలో రూ.4వేలు, ఖరీఫ్ సమయంలో రూ.4వేలు ఇచ్చారు. అనంతరం రెండో ఏడాది సంవత్సరం ఎకరాకు రూ.8వేలు నుంచి రూ.10వేలకు ప్రభుత్వం పెంచింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 21 మండలాలు, 2.81లక్షల మంది రైతులు లబ్దిదారులుగా ఉండగా.. మొత్తం ఖరీఫ్‌కు సంబంధించి 2,81,740 మంది రైతులకు గాను రూ.345.44కోట్లు రైతుబంధు పథకం కింద రైతులకు జమ చేయాల్సి ఉంది. వాటిలో గత ఖరీఫ్‌నకు కేవలం ఇప్పటి వరకు సుమారుగా రూ.226కోట్లు 2.08లక్షల మంది మాత్రమే రైతుల ఖాతాల్లో జమైనట్టు అధికార యంత్రంగం పేర్కొంటోంది. ఇంకా ఖరీఫ్‌నకు సంబంధించి 64వేల మంది రైతులకు సూమరుగా రూ.118కోట్లు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. వారిలో కొందరు రైతుల పూర్తి వివరాలు కూడా అన్‌లైన్ కాక సూమరుగా 18వేల మంది రైతుల వివరాలు కాలేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సకాలంలో నగదు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రైతుబంధులో చిన్నరైతులకు ప్రాధాన్యం

అరకొర నిధులతో సకాలంలో అందని సాయం

సంగారెడ్డి,జనవరి31(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన నేపథ్యంలో రైతుబంధు సక్రమంగా అమలు కావడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రస్తుతం రబీ సీజ్ పూర్తవుతుండగా, గత ఖరీఫ్ సీజన్‌లో వేలాదిమంది రైతులకు పెట్టుబడి సాయం అందలేదనే విమర్శలున్నాయి. రబీ సీజ్‌లో ముందుగా చిన్న, సన్నకారు రైతులకే పెట్టుబడి సాయం అందనున్నట్టు సమాచారం. ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడంతో రైతుబంధుకు అరకొర నిధులే విడుదల చేసిన ప్రభుత్వం ముందుగా చిన్న, సన్నకారు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. జిల్లాకు విడుదలైన రూ.30 కోట్లను 20 గుంటల లోపు భూమి ఉన్న రైతులకే అందనుంది. 21 గుంటల నుంచి ఐదెకరాలలోపు రైతులకు రెండో విడత నిధులను విడుదల చేశాకే అందించనున్నట్లు తెలిసింది. 2019 ఖరీఫ్ సీజన్‌లో 4,00,34 మంది రైతులకు రూ.84.46 కోట్ల పెట్టుబడి సాయం నిధులు పెండింగ్‌లోనే ఉన్నాయి. అయితే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోని 2 లక్షల 47 వేలమంది రైతులకు రూ.300 కోట్ల నిధులు విడుదల కావాల్సి ఉన్నది. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గత ఖరీఫ్, ప్రస్తుత రబీ సీజన్లకు సంబంధించి రూ.8,460 కోట్లు అవసరం ఉండగా.. కేవలం రూ.1000 కోట్లు మాత్రమే విడుదల చేస్తూ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులను కేవలం చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ లెక్కన సంగారెడ్డి జిల్లాకు కేవలం రూ.30 కోట్లు మాత్రమే విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని మొత్తం 2,92,194 మంది రైతులకు రూ.377 కోట్లు అవసరం ఉండగా, కేవలం రూ.30 కోట్లు మాత్రమే విడుదలైతే రైతుబంధు పథకం అమలుతీరు ప్రశ్నార్థకంగా మారనున్నది. రబీ సీజన్ దాదాపుగా ముగుస్తున్నా అన్నదాతకు పెట్టుబడి సాయం అందడం లేదు. అక్టోబరులో ప్రారంభమైన రబీ ఫిబ్రవరి మొదటివారంలో ముగియనున్నది. పంటసాగు పక్రియ కూడా పూర్తయింది. సీజన్ ప్రారంభమై 3 నెలలు పూర్తవుతు న్నా.. సాయం అందకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సి వచ్చింది. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి 2 లక్షల 47 వేలమంది రైతు ల వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేశారు. వీరికి రూ.300 కోట్ల పెట్టుడి సాయం విడుదల కావాల్సి ఉన్నది. మిగిలిన 45 వేల మంది రైతుల వివరాలు నమోదు చేయాల్సి ఉన్నది.

డిండి ఎత్తిపోతలకు ఆటంకాలు

అడుగడుగునా అవాంతరాలు

నల్లగొండ,జనవరి31(ఆర్ఎన్ఎ): నల్లగొండ జిల్లాలో ఎ÷-లోరైడ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఉద్దేశించిన డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ముందుకు సాగడంలేదు. తరచూ డిజైన్‌లో మార్పుతోనే అధికారులు సరిపెడుతున్నారు. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండ జిల్లాలోని మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. ప్రస్తుతం ఏదుళ్ల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకొని ఉల్పర రిజర్వాయర్‌లోకి తరలించి శివన్నగూడెం వరకు నీరు అందించాలని మరో ప్రతిపాదనను అధికారులు రూపొందించారు. మొదటగా పాలమూరు, రంగారెడ్డి నుంచి రోజుకు అర టీఎంసీ చొప్పున నీటిని డిండి రిజర్వాయర్‌కు తరలించాలని డిజైన్ రూపొందించారు. మళ్లీ ఏదుళ్ల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకోవడంతో పాటు ఉల్పర రిజర్వాయర్ ద్వారా నీరు అందించాలని ప్రతిపాదనలు రూపొందించినట్లు డిండి ఎత్తిపోతల అధికారులు చెబుతున్నారు. భూ పరిహారంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించి పనులు చేపట్టాలని రిజర్వాయర్ల కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. రిజర్వాయర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిధుల కొరత లేదని, భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ పరిహారం అందుతుందని అధికారులు తెలిపారు.డిండి ఎత్తిపోతల ప్రాజెక్టును 2005లో రూ.6150 కోట్లతో మర్రిగూడ మండలం శివన్నగూడెం వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. రెండున్నరేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని ప్రారంభ సభలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్‌ల కింద భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు పూర్తిస్థాయిలో జరగలేదు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు పరిహారం పూర్తిస్థాయిలో అందజేసి పనులు చేపట్టాలని భూ నిర్వాసితులు తరచు రిజర్వాయర్ నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారు. దీంతో పనులు నిలిచిపోతున్నాయి. శివన్నగూడెంలో 12.5 టీఎంసీలు, కిష్టరాయన్‌పల్లిలో 5.68 టీఎంసీలు, గొట్టిముక్కలలో 1.76 టీఎంసీలు, సింగరాజుపల్లిలో 0.83 టీఎంసీలు, చింతపల్లిలో 0.9 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం డిండి మండలం సింగరాజుపల్లి, దేవరకొండ మండలం గొట్టిముక్కల రిజర్వాయర్ పనులు 90 శాతానికి పైగా పూర్తయ్యాయి. మిగతా రిజర్వాయర్ల కింద భూపరిహారం పూర్తిస్థాయిలో చెల్లింపు చేయకపోవడంతో ముందుకు సాగడం లేదు. కిష్టరాయన్‌పల్లి రిజర్వాయర్ పనులు చేపడుతుండగా ఇటీవల భూనిర్వాసితులు పరిహారం అందించి పనులు చేపట్టాలని పనులు నిలిపివేశారు. ఇలాంటి సంఘటనలు రిజర్వాయర్ల వద్ద తరచూ జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం రూపొందించనున్న నూతన డిజైన్‌లో ఉల్పర నుంచి డిండి, సింగరాజుపల్లి, చింతపల్లి, గొట్టిముక్కల, ఇర్విన్, కిష్టరాయన్‌పల్లి, శివన్నగూడెం రిజర్వాయర్‌లోకి నీరు అందేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

గోశాలల్లోని జీవాలకు వైద్య సేవలు

సంచార వైద్యశాలను ప్రారంభించిన తలసాని

హైదరాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): దేశంలోనే మొదటిసారిగా గోశాలల్లోని జీవాలకు వైద్య సేవలను అందించేందుకు సంచార పశువైద్యశాలలను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందని పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

గురువారం మాసాబ్ టాంక్‌లోని పశు సంవర్ధశాఖ డైరెక్టర్ కార్యాలయంలో జీహెచ్ఎంసి పరిధిలోని గోశాలల్లోని జీవాలకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంచార పశు వైద్యశాలను ప్రారంభించారు. అనంతరం యానిమల్ వెల్ఫేర్‌బోర్డు రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ జీవాల సంరక్షణ కోసం ఏర్పాటైన యానిమల్ వెల్ఫేర్‌బోర్డు గత సమావేశంలో గోశాలలకు వైద్యసేవలు అందించేందుకు ఒక సంచార వైద్యశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగానే దీనిని ప్రారంభించి నట్టు చెప్పారు. జీహెచ్ఎంసి పరిధిలోని 43 గోశాలల నిర్వాహకులు ఈ వాహనాన్ని 1962 ద్వారా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ప్రతి 3 నెలలకు ఒకసారి బోర్డు సమావేశం నిర్వహిస్తామన్నారు. జీవాల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.ఉచితంగా టీకాలు, మందుల పంపిణీ చేస్తుందని తెలిపారు. గేదెలలో వ్యాధుల నివారణకోసం జనవరి 1 నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని చేపడుతున్నామని తెలిపారు. ఈసందర్భంగా టీకాల పంపిణీకి సంబంధించిన పోస్టర్లు, కర పత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ప్రభుత్వం ర

జనగామ పట్టణాన్ని వెంటాడుతున్న పారిశుద్ధ్య సమస్య

ఓపెన్ డ్రైనేజీలతో దోమలు, పందుల స్వైరవిహారం
మురికికూపాలుగా పలువార్డులు
కొత్త పాలకమండలి నిర్ణయాలకు ఎదురుచూపులు

జనగామ,జనవరి31(ఆర్ఎన్ఎ): దశాబ్దాలుగా జనగామ పట్టణ పాలకవర్గాలు మారుతున్నప్పటికీ ప్రజలను పట్టిపీడిస్తున్న పారిశుధ్య సమస్య కొలిక్కి రావడంలేదు. పారిశుధ్యం నివారణ కోసం నెలకు రూ.20లక్షల వరకు ప్రజాధనం ఖర్చు చేస్తున్నా ఎక్కడి చెత్త అక్కడే చందంగా పరిస్థితి మారింది. పలు వార్డులు మురికి కూపాలుగా మారాయి. దోమలు, పందులు, కుక్కలు, కోతులతో ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు.

పారిశుధ్యం సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాల్సిన అవసరం ఉంది. మునిసిపాలిటీ పరిధిలో రూ.30కోట్ల వ్యయంతో మంజూరైన అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పనుల్లో నాణ్యత లోపించింది. పనులు ప్రారంభమై ఏడాది కావస్తున్నా ఇంకా కొనసాగుతున్నాయి. పట్టణంలో రోడ్లపరిస్థితి అధ్వానంగా మారింది. ప్రధానంగా చౌరస్తా నుంచి సూర్యాపేట రోడ్డు మోకాలు లోతు గుంతలుపడి నరకాన్ని చవిచూపిస్తున్నాయి. కొత్తగా మునిసిపాలిటీల్లో విలీనమైన యశ్వంతాపూర్ పరిధిలోని కాలనీలు, శామీర్‌పేట పరిధిలోని ప్రాంతాలు అభివృద్ధికి ఆమడదూరాన ఉన్నాయి. ఎల్లమ్మ గుడిప్రాంతంలో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా శామీర్‌పేట గ్రామపంచాయతీ నుంచి మునిసిపాలిటీలో విలీనమైన వికా?సనగర్, వడ్లకొండ రోడ్డు ప్రాంతాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. చీటకోడూరు రిజర్వాయర్ వద్ద రూ.20 కోట్లతో ఏర్పాటు చేసిన ఫిల్టర్‌బెడ్ పథకం ద్వారా పట్టణ ప్రజలకు రక్షిత తాగునీరు అందించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. తాగేందుకు పనికిరాని విధంగా నీటిసరఫరా జరుగుతుండడంతో స్వచ్ఛమైన తాగునీరు కలగా మారింది. ప్రైవేటు వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలిసి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతు న్నాయి. మునిసిపాలిటీల ద్వారా సరఫరా చేస్తున్న నీరు తాగేందుకు పనికిరాకుండా పోవడంతో వాటర్ఎ÷-లాంట్ల ద్వారా తాగునీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన అవసరం ఉంది. మునిసిపాలిటీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులపైనే ఆధారపడకుండా స్థానికంగా ఉండే ఆదాయ వనరులపై పాలకవర్గం దృష్టిపెట్టాల్సి ఉంది. ముఖ్యంగా మునిసిపాలిటీకి చెందిన వాణిజ్య సముదాయాలను విస్తరింపచేసి తద్వారా ఆదాయం పెరిగేలా చూడాలి. వ్యాపార వాణిజ్య సంస్థలకు ట్రేడ్ లైసెన్స్‌లు జారీచేసి ఆదాయాన్ని పెంపొందించుకోవాలి. మునిసిపాలిటీ పరిధిలో కబ్జాలకు గురవుతున్న మాస్టర్ఎ÷-లాన్ రోడ్లపై దృష్టిని పెట్టాల్సి ఉంది. అక్రమ లేఔట్లు, అక్రమ నిర్మాణాలను పరిశీలించి ఆదాయ వనరులను పెంచుకోవాల్సి ఉంది. పన్నుల వసూళ్లలో తేడాలను గుర్తించి తద్వారా ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంది. లేఔట్‌లేని అక్రమ వెంచర్లను గుర్తించి ప్రజలు నష్టపోకుండా చూడడంతోపాటు మునిసిపాలిటీకి ఆదాయం వచ్చేలా చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొలువుదీరిన కొత్త మునిసిపల్ పాలకవర్గంపై పట్టణ ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. ప్రధాన కూడళ్ల సుందరీకరణతోపాటు పచ్చదనం పరిశుభ్రత, తాగునీటి సమస్య, రోడ్ల మరమ్మతులు తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులతోపాటు స్థానిక వనరులను పెంచుకుని వాటిని సద్వినియోగం అయ్యేలా చూడాలని కోరుతున్నారు. గాడితప్పిన మునిసిపల్ పాలన గాడినపెట్టి అధికారుల అలసత్వానికి తావివ్వకుండా ప్రజల ఎజెండాకు అనుగుణంగా పట్టణాభివృద్ధికి కృషిచేస్తారని ఆశిస్తున్నారు. సమస్యలపట్ల అవగాహన ఉన్నవారే కౌన్సిలర్లు, చైర్‌పర్సన్, చైర్మన్‌గా ఎన్నిక కావడంతో పట్టణ ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పిస్తారని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. వారి ఆశలను వమ్ముచేయకుండా అభివృద్ధివైపు పట్టణం పయనించేలా చూడాల్సిన తరుణం ఆసన్నమైంది. మునిసిపాలిటీ పరిధిలో సమస్యలపై ప్రతీవారం గ్రీవెన్స్ నిర్వహించి సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించి పరిష్కరించాలని కోరుతున్నారు. స్థానికంగా అత్యవసరమైన పనులకు అవసరమై నిధులు మంజూరు చేసేలా సభ్యులు కౌన్సిల్ దృష్టికి తీసుకరావాలని కోరుతున్నారు. ప్రధాన సమస్యలైన పారిశుధ్యం, తాగునీటి సమస్య, వీధిదీపాలు, దోమలు, కోతులు, పందులు, కుక్కల నియంత్రణ, డంపింగ్ యార్డుల ఏర్పాట్లపై కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజాసంక్షేమమే పరమావధిగా ముందుకెళ్లాలని కోరుతున్నారు. సమస్యలపై చైర్‌పర్సన్ నిత్యం స్పందిస్తు ప్రతినెలా జరిగే సమావేశంలో అత్యవసర పనులకు అనుమతులు మంజూరుచేసే విధంగా కొత్తమునిసిపల్ చట్టం ప్రకారం ముందుకు సాగాలని కోరుతున్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో నిరంతర వెట్టిచాకిరి

ఒత్తిడిలో మహిళా టీచర్ల విధులు
ప్రైవేట్ టీచర్ సంఘాల నేతల ఆవేదన

హైదరాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చే÷-తున్న ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారని ప్రైవేట్ పాఠశాలల టీచర్లు వాపోతున్నారు. పెద్ద బాధ్యతను వోస్తున్న టీచర్ల అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెచ్చి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రైవేట్ మహిళా టీచర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా టీచర్లు ఉంటే వారిలో సగం మంది మహిళా టీచర్లు ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉంది. మంచి ఫలితాలు రాబట్టడంలో వీరు నిరంతరం శ్రమిస్తున్నా గుర్తింపు లేకుండా పోయిందని ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి నిరుపమ అన్నారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల చెల్లింపుల్లోనూ యాజమాన్యం వివక్ష చూపుతుంది.దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుంది. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్నాయి. టీచర్లనే సేల్స్‌మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. విధుల భారంపై ధైర్యం చేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని యాజమాన్యాలు కుండబద్దలు కొడుతున్నాయి. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. విద్యాహక్కు చట్టం ఎమ్ఎన్-1 ప్రకారం యాజమాన్యం ఆదాయంలో 15 శాతం డబ్బును ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కేటాయించాలి. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం కేటాయించాలి. కాని యాజమాన్యాలు నిబంధనలకు పాతర వేస్తూ, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. వేల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుంటు న్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. ఒకవైపు పనుల భారం మోపుతో, మరోవైపు ర్యాంకులు రాకపోయినా, ఉత్తీర్ణత శాతం తగ్గినా టీచర్లపైనే బాధ్యత వేస్తూ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. దీంతో అటు ర్యాంకులు సాధించేలా బోధన చేయలేక, ఇటు ఇతర పనులు చేయలేక టీచర్లు సతమతమవుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఈ ధోరణి మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రైవేట్ టీచర్లు చెబుతన్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయన్నారు.

కందుల కొనుగోల్‌మాల్

వ్యవసాయ మార్కెట్‌లో అధికారుల చేతివాటం

మహబూబ్‌నగర్,జనవరి31(ఆర్ఎన్ఎ): వ్యవసాయ మార్కెట్ యార్డులో కొందరు కొనుగోలు దారులు రైతులు తీసుకొచ్చిన వాస్తవ ధాన్యం లెక్కట్లో గోల్‌మాల్ చేస్తున్న ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది.

. ఇందుకు సంబంధించి ముగ్గురు కొనుగోలుదారుల వద్ద వచ్చిన ధాన్యం, దడవాయిలకు ఇచ్చిన చెల్లింపుల విషయంలో భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు తెలిసింది. ఇవన్ని సాక్ష్యాధారాలతో సహ బయటపడడంతో రాజకీయ అండతో బయటపడేందుకు కొందరు దళారులు హైదరాబాద్ వెళ్లి పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. వ్యవసాయ మార్కెట్ యార్డులో అక్రమ వ్యాపారానికి అడ్డూ అదుపులేకుండా పోతుంది. రాజకీయాలు చేయడంలో ఆరితేరిన వ్యాపారస్తులు, అధికారులు కుమ్మక్కై ఇష్టారీతిన వ్యవహరిస్తుం డడంతో ఫిర్యాదులు రాష్ట్రస్థాయి దాకా వెళ్తున్నాయి. మార్కెట్‌యార్డులో తారాస్థాయికి చేరిన వివాదాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యానికి మద్దతు ధర దక్కకుండా చేస్తున్న వైనం విమర్శలకు దారీ తీస్తోంది. విత్తనాలు వేసినప్పటి నుంచి దిగుబడిని మార్కెట్లో విక్రయించు కునే వరకు కంది రైతులకు కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం ఇటీవల అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ద్వారా కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది. కంది పంట కనీస మద్దతు ధర రూ.5800లుగా నిర్ణయించింది. కానీ పూర్తి స్థాయిలో కందులను కొనుగోలు చేయకపోవడం సమస్యగా మారిం ది. ఒక్కో రైతు నుంచి ఎకరాకు మూడు క్వింటాళ్ల చొప్పున మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులు ఇబ్బంది పడ్తున్నారు. జిల్లా లోని పలు మండలాల్లో సారవంతమైన నేలలు ఉండడం, సాగునీరు పుష్కలంగా లభ్యమవుతుం డడంతో ఎక్కువ మంది రైతులు కందిని సాగు చేశారు. ఆయా మండలాల్లో దాదాపు 30 వేల క్వింటాళ్ల వరకు కందులు దిగుబడి అయినట్లు అంచనా. అయితే ప్రభుత్వం ఎకరానికి మూడు క్వింటాళ్ల చొప్పున మాత్రమే కొంటోంది. ప్రభుత్వం నిర్ణయించిన పరిమితితో రైతులు పండించిన పంటనంతా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే పరిస్థితి లేదు. దీంతో అనివార్యంగా దళారులను లేదా ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

త్వరలోనే పోడుభూముల సమస్యకు పరిష్కారం

సిఎం కెసిఆర్ స్వయంగా దీనిపై ప్రకటన చేశారు
గిరి బ్రాండ్ తేనె ఆవిష్కరణ
గిరిజన సలహామండి సమావేశంలో మంత్రి సత్యవతి

హైదరాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): పోడుభూమలు సమస్యపై సిఎం కెసిఆర్ స్వయంగా హామీఇచ్చారని, త్వరలోనే దీనికి పరిష్కారం దక్కగలదని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఈ సమస్యపై స్వయంగా సీఎం కేసీఆర్ గారే స్పష్టంగా హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి అన్నారు. మంత్రి అధ్యక్షతన దామోదర సంజీవయ్య సంక్షేమభవన్‌లో 6వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో గిరిజన సమస్యలు, వాటి పరిష్కారాలపై గిరిజన ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్చించారు. పోడు భూముల సమస్య పరిష్కరించాలని గిరిజన నేతలు చర్చించినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ గారు అనేక గురుకుల విద్యాలయాలు ఇచ్చారు. ఇంకా కూడా గురుకులాలు కావాలని గిరిజన నేతలు కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. గిరిజన శాఖలో, ఐటీడీఏ లలో ఉన్న గిరిజన బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లోని రోడ్లకు అటవీశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రతి శాఖ నుంచి ఒక లైజనింగ్ ఆఫీసర్ పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. గిరిజనుల రిజర్వేషన్లు 9.8 శాతం పెంచే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్ళి కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి ఈ విద్యా సంవత్సరం నుంచి వాటిని అమలు చేసే విధముగా ప్రయత్నించాలని తీర్మానం చేసినట్లు మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఇంకా కొన్ని తండాలకు అస్సలు రోడ్ లేదని ఎమ్మెల్యే శంకర్ నాయక్ చెప్పారు. దీనిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన శాఖలోని వివిధ పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు, యువ పారిశ్రామిక వేత్తలకు, నిరుద్యోగులకు మంజూరు చేసిన సబ్సిడీ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు చేసిన విజ్ఞప్తిని సీఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. ఈ 6వ గిరిజన సలహా మండలి సమావేశానికి వచ్చి సహకరించిన గిరిజన ప్రజా ప్రతినిధులు, అధికారులందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. సమావేశం అనంతరం గిరిజన శాఖ 'గిరి' బ్రాండ్ తో తయారు చేసిన తేనె ప్యాకెట్లను మంత్రి బహిరంగ మార్కెట్లోకి విడుదల చేశారు. గిరి బ్రాండ్ పేరుతో గిరిజన సహకార సంస్థ గత కొన్నేళ్లుగా నాణ్యమైన తేనెను ప్రజలకు అందిస్తోందని, ఈరోజు విడుదల చేసిన హాని ట్విగ్స్ మరింతగా ప్రజలకు ఉపయోగ పడుతాయన్నారు. వీటిని గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యేను బెదిరించిన వారిపై కేసు

బెంగళూరు,జనవరి31(ఆర్ఎన్ఎ): ఇద్దరు యువకులపై కర్ణాటక పోలీసులు సుమోటో కేసు నమోదు చేశారు. జనవరి 27న పౌరసత్వ సవరణ చట్టానికి అనుకూలంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఇద్దరు యువకులు ఎమ్మెల్యే యూటీ ఖాదిర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ..అవసరమైతే ఎమ్మెల్యే ఖాదిర్ అవయవాలు కత్తిరిస్తామని, తల నరికేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మాజీ మంత్రి, మంగళూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే యూటీ ఖాదిర్‌పై బెదిరింపులకు పాల్పడిన

నేటినుంచి చెర్వుగట్టు జాతర

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

నల్లగొండ,జనవరి31(ఆర్ఎన్ఎ): తెలంగాణలో రెండో శ్రీశైలంగా.... నల్లగొండ జిల్లాలో అతిపెద్ద శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబయ్యింది. ఫిబ్రవరి 1 నుంచి 6వ తేదీ వరకు వారం రోజుల పాటు స్వామివారి జాతర జరగనుంది. దీంతో జాతర ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. జిల్లాలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు ఉండటంతో ఇన్‌చార్జి కలెక్టర్ చంద్రశేఖర్ సూచనల మేరకు అనుబంధ ప్రభుత్వ విభాగాల జిల్లా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లా నుంచే కాకుండా రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు చెర్వుగట్టు క్షేత్రానికి తరలిరానున్నారు.

జాతర నేపథ్యంలో గుట్టపైన, కింద ఉన్న ఆలయాలకు రంగులు వేశారు. ఆలయ రాజగోపురాలు, ప్రాకారాలు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాల అలంకరణతో ఉత్సవ శోభను తెచ్చిపెట్టాయి. పార్కింగ్ స్థలాలను చదును చేయడాన్ని పూర్తిచేసి బారికేడ్లు కడుతున్నారు. చెర్వుగట్టుకు నంది ఆర్చీ నుంచి ఎల్లారెడ్డిగూడెం నుంచి వచ్చే దారిలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వద్ద పురుషులు, మహిళలకు వేర్వేరుగా తాత్కాలిక టాయ్‌లెట్ బ్లాక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో ఉత్సవ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి ఇప్పటికే పలు పర్యాయాలు దేవస్థానాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తూ త గు సూచనలు చేస్తున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా దుకాణాలను వెనక్కి జరిపించారు.

భర్త,కుమార్తె మరణంతో దెబ్బతిన్న కుటుంబం

భావోద్వేగానికి గురైన బ్రియాంట్ భార్య

న్యూయార్క్,జనవరి30(ఆర్ఎన్ఎ): తన భర్త, కుమార్తె మరణవార్తతో తమ కుటుంబం పూర్తిగా నాశనమైందని బాస్కెట్‌బాల్ దిగ్గజం కోబీ బ్రయంట్ భార్య వెనెస్సా బ్రయంట్ భావోద్వేగానికి గురయ్యారు. వారు లేనిలోటు ఎవరూ పూడ్చలేరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాదకర సమయంలో తమకు తోడుగా ఉన్న లక్షలాది మందికి ధన్యవాదాలు తెలిపారు. అభిమానులు ముద్దుగా 'బ్లాక్ మాంబా' అని పిలుచుకునే బాస్కెట్ బాల్ లెజెండ్ కోబీ బ్రయంట్, కుమార్తె గియానా(13)తో సహా మరో ఏడుగురు ఆదివారం కాలిఫోర్నియా సమీపంలోని క్యాలాబసస్ వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. ఈ నేపథ్యంలో కోబీ మరణంపై అతడి భార్య వెనెస్సా గురువారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేసింది. ఈ విషాదకర సమయంలో తమకు తోడుగా ఉన్న లక్షలాది మందికి ప్రజలకు ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. మాపట్ల చేసిన ప్రార్థనలకు ధన్యవాదాలు. మాకు ఖచ్చితంగా అవి అవసరం. నేను ఎంతో ఆరాధించే నా భర్త అకస్మాత్తుగా కోల్పోవడం మా కుటుంబాన్ని అగాధంలోకి నెట్టివేసిందిఖి అని అన్నారు.

ఇగ్నో ద్వారా ఎస్సీ,ఎస్టీలకు ఉచిత విద్య

ఫీజుల భారం లేకుండా కోర్సులు

హైదరాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): ఎస్సీ,ఎస్టీలకు చెందిన పేద విద్యార్థులు రూపాయి చెల్లించకుండానే డిగ్రీని పూర్తి చేసుకునే వెసులుబాటును ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో) కల్పిస్తున్నది. సంప్రదాయ డిగ్రీ కోర్సులతో పాటు, పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా, డిప్లొమా సర్టిఫికెట్ కోర్సుల్లోనూ ఉచితంగా ప్రవేశాలు పొందేందుకు అవకాశమిస్తున్నది. కష్టాల కడలిలో చదువుకు స్వస్తి చెప్పిన వారికి ఆశాదీ పంగా ఉంది. ఆసక్తిగల వారి ఇంట్లో ఉంటూ చదవుకునే అవకాశం ఇస్తోంది. ఆర్థిక ఇబ్బందులు.. వయస్సు నిబంధనలు. .హాజరుపట్టికలతో అవసరం లేకుండా వెలుగులు నింపేలా చూస్తోంది. గృహిణులు, రైతులు, నైపుణ్యత గల కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు వృత్తి ఏదైనా అందరికి అవకాశం కల్పిస్తోంది. ఇలాంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి ఉచిత విద్యనందిస్తున్నది. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన వారికి ఫీజు మినహాయింపు లేదంటే ఫీజు రీఎంబర్స్‌మెంట్ ద్వారా ఉచితంగా విద్యనందిస్తున్నది. దీంతో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు రూపాయి చెల్లించకుండానే డిగ్రీని పూర్తి చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నది. సంప్రదాయ డిగ్రీ కోర్సులతో పాటు, పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిఎ÷-లొమా, డిఎ÷-లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లోనూ ఉచితంగా ప్రవేశాలు పొందేందుకు అవకాశమిస్తున్నది. ఇలా ఏకంగా 128 కోర్సుల్లో చేరేందుకు అవకాశం కల్పించింది.

విభజన సమస్యలపై సిఎస్‌ల చర్చ

హైదరాబాద్,జనవరి31(ఆర్ఎన్ఎ): విభజన సమస్యల పరిష్కారంపై తెలుగు రాష్ట్రాల అధికారులు సమావేశమయ్యారు. నగరంలోని బీఆర్‌కే భవన్‌లో తెలంగాణ సీఎస్ సోమేష్ కుమార్, ఏపీ సీఎస్ నీలం సాహ్ని భేటీ అయ్యారు. సమావేశంలో ఇరు రాష్ట్రాల విభజన వ్యవహారాల కార్యదర్శులు పాల్గొన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ ఆదేశాల మేరకు అధికారులు సమావేశమయ్యారు. వివిధ అంశాలపై వీరు చర్చించారని సమాచారం. ప్రధానంగా సిఎంలు గతంలో చర్చించి నిర్దేశించన వాటిపై వీరు ప్రస్తావించారని తెలుస్తోంది.

కర్నూలు జిల్లాలో దారుణ హత్య

కర్నూలు, జనవరి31 (ఆర్ఎన్ఎ): కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల పరిధిలోని ఉప్పలపాడు, ఉయ్యాలవాడ గ్రామాల మధ్య గురువారం సాయంత్రం ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన వడ్డె చిన్నయ్య కుమారుడు వడ్డె లక్ష్మన్న(40) కల్లూరు మండలం నాయకల్లు గ్రామానికి చెందిన పార్వతమ్మను వివాహం చేసుకున్నాడు. వీరికి శివలలిత, రాజేశ్వరితో పాటు కుమారుడు సంతానం. మొదటి కూతురు శివలలితను ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన రమేష్‌కు ఇచ్చి వివాహం చేశాడు. మిగతా ఇద్దరు పిల్లలు, భార్యతో కలిసి పదేళ్ల పాటు భార్య పుట్టినిల్లు నాయకల్లులో నివాసం ఉండేవారు. గత ఏడాది రంజాన్ పండుగ సందర్భంగా (2019 జూన్ 5న) ఇంటి గోడ విషయంలో జరిగిన ఘర్షణలో యువకుడు వడ్డె వెంకటేశ్వర్లు(19), లక్ష్మన్న గొడవ పడ్డారు. ఈ గొడవలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందడంతో ఉల్లిందకొండ పోలీసులు ప్రధాన ముద్దాయి లక్ష్మన్నతో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా, ఆరు నెలల క్రితం బెయిల్‌పై బయటకు వచ్చారు. అనంతరం లక్ష్మన్న స్వగ్రామైన బుక్కాపురం గ్రామానికి మకాం మార్చాడు. గ్రామంలో కొంతకాలంగా బర్రెలను మేపుకుంటూ జీవనం సాగించాడు. పది రోజుల నుంచి ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనులకు వెళ్లేవాడు.

పథకం ప్రకారమే హత్య

గురువారం సాయంత్రం ఐదుగురు ప్రత్యర్థులు ఏపీ 21ఎల్ 4055 నంబర్ ఇండికా కారులో వచ్చి పథకం ప్రకారం లక్ష్మన్నను కత్తులతో విచక్షణ రహితంగా పొడిచి, తలపై బండరాళ్లతో మోది హత్య చేసి పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. అదే సమయంలో హతుడి చిన్నాన్న కుమారుడు ఎల్లనాగన్న బండల లోడుతో ట్రాక్టర్‌ను తీసుకొచ్చేలోగా ప్రత్యర్థులు కారులో పరారయ్యారు. ట్రాక్టర్ ద్వారా కొంత దూరం వెంటాడినా ఫలితం దక్కలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రత్యర్థుల కారు డీఆర్‌డీఓ ప్రాజెక్టు, కాల్వబుగ్గ మీదుగా జాతీయ రహదారిపై వెళ్లినట్లు అక్కడ అమర్చిన సీసీ కెమరాల ఆధారంగా గుర్తించారు. ఓర్వకల్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని తాలూకా సీఐ శ్రీనాథ్‌రెడ్డికి సమాచారమివ్వడంతో ఆయన అ క్కడికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు.

ప్రైవేటు సిబ్బందికి మంగళం

ఉద్యోగాలు పోతే బతికేదెలా అంటున్న స్టాఫ్

వరంగల్,జనవరి31(ఆర్ఎన్ఎ): వరంగల్ సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో దశాబ్దకాలంగా పనిచేస్తున్న ప్రైవేట్ సిబ్బంది తొలగింపుకు రంగం సిద్ధం అయింది. రోగులనుంచి యూజర్ చార్జీ వసూలును నిలిపివేస్తుండడమే ఇందుకు కారణమ ని తెలుస్తోంది. దీంతో ఆస్పత్రిలో కంప్యూట ర్, ల్యాబ్ సేవలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. 100 పడకలకు పెంచిన ప్రభుత్వం ఈ మేరకు అవసరమైన వ